RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDiA



## బాధ్యతలు చేపట్టిన చేవెళ్ల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



చేవేళ్ల నియోజకవర్గం ఏప్రిల్ 1 **(నేటి శుభోదయ):** చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో గల చేవేళ్ల నూతనంగా ఎన్నికైన చేవెళ్ల కోర్ట్ బార్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులతో పాటు మిగతా అన్ని విభాగాల్లో పదవులకు ఎన్నికైన వారు మంగళవారం బార్ అసోసియేషన్ హాల్లో బాధ్యతలను స్వీకరించారు. చేవేళ్ల బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా చేగురి మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులు కృష్ణ గౌడ్ , నర్సింలు, జాయింట్ సెక్రటరీగా యాదగిరి గౌడ్, ట్రెజరర్ గా రవీందర్ రెడ్డి, లైబ్రేరియన్ గా మల్లేశం, స్పోర్ట్స్ మరియు కల్చరల్ సెక్రటరీగా ప్రభాకర్ రెడ్డి, లేడీ రిప్ర సెంటెటివ్ గా గీతా వనజాక్షి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఈశ్వరయ్య , ప్రదీప్ రెడ్డి, ప్రకాశం, శివరాజ్ గౌడ్, రవీందర్ లకు ఎలక్షన్ అధికారులు రవిశంకర్ గౌడ్ , పాండురంగారెడ్డి బాధ్యతలు అప్పగించారు.

## " దుర్గి గ్రామంలో " వికలాంగుల " పెన్షన్ పంపిణీ" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు

### జిల్లా కలెక్టర్ అరుణబాబుకు ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు రమేష్ మాదిగ దుర్గి లో ఎస్సీలకు సమాధుల ఖాళీ స్థలం కావాలని వినతి పత్రం అందజేత



**(నేటి శుభోదయ):** 1ఏప్రిల్ పల్నాడు జిల్లా దుర్గి: పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని దుర్గి గ్రామంలో జిల్లా కలెక్టర్ పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి రమేష్ మాదిగ " కలెక్టర్ అరుణ్ బాబు కు వినతి పత్రం అందించిన " ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు " కందుకూరి రమేష్ మాదిగ " ఆధ్వర్యంలో సమాధుల కొరకు య : 2:50 సెంట్లు భూమిని స్థలాన్ని ఇప్పించవలసిందిగా " కలెక్టర్ కు "అర్జీ " ఇవ్వటం జరిగింది. గతంలో" డొంక పోరంబోకు" స్థలంలో" అర ఎకరం" భూమిలోనే చనిపోయిన వారిని అక్కడే భూస్థాపితం చేయడం





జరుగుతుంది. ఆ కొంచెం స్థలంలో ఇబ్బందిగా ఉంటుంది. అందుకని ప్రభుత్వం ద్వారా "సమాధుల" కొరకు "రెండు ఎకరాల 50 సెంట్లు భూమిని" " మంజూరు చేయవలసిందిగా కలెక్టర్ ని కోరడమైనది. వెంటనే కలెక్టర్ దుర్గి మండల తాసిల్దార్ కు ఆదేశాలు జారీ చేస్తూ ఈ సమస్యను వీలైనంత త్వరలో పరిష్కరించమని దుర్గి తాసిల్దార్ కు అరుణ్ బాబు ఆదేశాలు జారీ చేశారు ఈయొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పలనాడు జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు రమేష్ మాదిగ, ఇంజమూరి సంజయ్, రాయపాటి సాగర్, శ్యామ్ శ్యామ్, అభిషేక్ , ఇమ్మానుయేలు , తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ ప్రజలు ! రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

### కమిషనర్ శరత్ చంద్ర..

గండిపేట ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): నిరుద్యోగ యువతీ యువకులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి శరత్ చంద్ర ఓ విడుదల చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి 14 తేదీ వరకు తమ దరఖాస్తులను కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ సూచించారు. ఇది కేవలం బల్ల కూడా జాకీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలకు అవకాశం కల్పించామని ఆయన తెలిపారు. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయం, కిస్మత్ పూర్ లో ఆసక్తి గలా వారి నుండి దరఖాస్తులు స్వీకరించబడునని అన్నారు.

**దరఖాస్తుతో జాతపరచవలసినవి:**

1. ఆధార్ కార్డు, 2. కుల ధ్రువీకరణ పత్రము. 3. ఆదాయ ధ్రువీకరణ పత్రము / ఆహార భద్రత కార్డు ? అవసరమైన మేరకు జాతపరచవలసిన సంబంధిత ధృవ పత్రములు: 1. వికలాంగుల ధృవ పత్రము. 2. విద్య అర్హతలు. 3. ఏదైనా ట్రైనింగ్ పొందిన ధృవ పత్రము. 4. డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగం) కావున బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలోని ఆసక్తి గల ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ, మరియు ఈబిసి/ఈడబ్ల్యూ వర్గాల వారు నిర్ణీత సమయంలో ఇట్టి అవకాశమును సద్వినియోగం చేసుకోగలేరని తెలియజేయడమైనది.

## రాజేంద్రనగర్ నియోజకవర్గం లో ఆహార భద్రత వినియోగదరులకు సన్నబియ్యం ముఖమును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి.ఏప్రిల్01(నేటిశుభోదయ): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆహార భద్రత కార్డు వినియోగదారులకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని రాజేంద్రనగర్



నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ మంగళవారం శంషాబాద్ లో ప్రారంభించారు. శంషాబాద్ మున్సిపల్ పరిధిలో శ్రీశైలం కు చెందిన రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ఆహార భద్రత కార్డు ఉన్న లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన తెలంగాణ రాష్ట్రంలో ఈ ఉగాది పండుగ చరిత్ర పుటం నిలిచిపోతుందని అన్నారు. దారిద్రరేఖకు దిగువన ఉన్న పేదలకు ఆహార భద్రత కల్పించాలన్న సంకల్పంతో మన సీఎం రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ అమల్లోకి తెచ్చారు అని గుర్తు చేసారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా దశలవారీగా ప్రతి హామీని నెరవేరుస్తున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే ఒక కాంగ్రెస్ పార్టీయేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మా మహేందర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్ నార్సింగ్ మార్కెట్ కమిటీమాజీ చైర్మన్ వెంకటేష్ గౌడ్,కోలన్ మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు మేకల వెంకటేష్, మురళి తాజ్ బాబా, కోఆప్షన్ సభ్యులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందజేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఆనగౌని శ్రీకాంత్ గౌడ్



శంషాబాద్ ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులు, ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని చొప్పున అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందుతుందని నార్సింగ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా దశలవారీగా నెరవేరుస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే చెందుతుందని దీని ప్రజలు గ్రహించాలని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించిన వారికి జీరో బిల్లును అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన అభివర్ణించారు. గత ప్రభుత్వం కంటే ఎంతో ఉన్నతంగా ప్రతి అర్హులకు వితంతు వికలాంగ వృద్ధాప్య పింఛన్లను క్రమం తప్పకుండా అందజేస్తున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కొండెక్కిన సిలిండర్ బండ ధరను తగ్గించే కేవలం 855 రూపాయలకే అందజేస్తున్న ఘనత కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమని ఆయన గుర్తు చేశారు.ప్రధానంగా గూడులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇప్పటికే ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని దీంతోపాటు సొంత స్థలం కలిగి నిరుపేదలైన వారికి ఆర్థికంగా ఇల్లు కట్టుకునేందుకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ ఇల్లు లేని వారు లేకుండా చేయాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆ దిశగా ముందుకు అడుగులేస్తున్నారని గుర్తు చేశారు. గతంలో 10 సంవత్సరాలు పాటు అధికారం పాలించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకపోగా రాష్ట్రాన్ని దోచేసుకొని నిలువునా ముంచేశారని దీని కారణంగా తెలంగాణ రాష్ట్రం అప్పుల పాల అయిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తూచా తప్పకుండా నెరవేరుస్తున్నారని ఆయన గుర్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన దినాల్లో ప్రాజెక్టుల పేరిట తన కుమారుడు కేటీఆర్ ఐటి శాఖ మంత్రిగా ఉన్న తన కుటుంబ సభ్యులు కవిత హరీష్ రావును రాష్ట్రాన్ని రాబందుల దోచుకుతిన్నారని విమర్శలు గుప్పించారు. లోటు బడ్జెట్గా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగులు బడ్జెట్ రాష్ట్రంగా మార్చి చూపిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని శ్రీకాంత్ గౌడ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## మణికొండ క్వాలిటీ సమస్యల పరిష్కారం కోసం బి.ఆర్.ఎస్ పార్టీ గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ

గండిపేట ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యలను సేకరించి వాటి పరిష్కారం కోసం బి ఆర్ఎస్ పార్టీ చేపట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ కార్యక్రమం మంచి సత్ఫలితాలను చూపిస్తుంది. మణికొండ గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఫ్రెండ్స్ కాలనీ పార్క్ నుంచి తులిప్ గార్డెన్ కాలనీల లోని కొంతమేర పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు వెలుబుచ్చిన ప్రధాన సమస్యలు:

చట్ట విరుద్ధంగా 24 డిసెంబర్ 2024 రోజున తెలంగాణ మునిసిపాలిటీ అధికారులు ప్రజలకు చెప్పా పెట్టకుండా ఆస్తి పన్ను



పెంచడం జరిగినదనీ, అట్టి పెరుగుదల పాత తేదీ 1 అక్టోబర్ 2024 నుంచి అమలు పరుస్తున్నామని తెలియ జేస్తూ, ఈ విషయమై మణికొండ మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఇంటి పన్ను కొందరికి



పెంచక, నోటీసు లాంటిది ఇవ్వ కుండా కొందరికి 3 రెట్లు పెంచడం, ఇట్టి పెంచిన తీరును మున్సిపల్ అధికారులను ప్రశ్నించి నప్పుడు గవర్నమెంటు ఆదేశాలను చూపించక పోవడం, పైపెచ్చు గత సంవత్సరం కొంత మందికే పెరిగింది గాని, నేటి నుంచి మొదలయ్యే ఈ సంవత్సరం అందరికీ పెంచుతామని చెప్పి తెలియ జేయడం విడ్డూరంగా ఉందనీ ప్రజలు ముక్త కంఠంతో వ్యతిరేకిస్తున్నారు. ఇంటి పన్ను పెంచిన విషయం మణికొండ మున్సిపాలిటీ కౌన్సిల్ లో కూడా చర్చ చేయకుండా, కనీసం అధికారిక ప్రకటన జేయక పోవడం వారి బాధ్యతలను విస్మరించి నట్టుగా ఉందని స్థానికులు వాపోయారు. ఈ విషయంపై మణికొండ మున్సిపాలిటీ ఒక ప్రకటన చేయాలని బి.ఆర్.ఎస్ పార్టీ గట్టిగా డిమాండ్ చేస్తున్నది. మంచినీటి కొరత తీవ్రంగా ఉన్నదని అందుకు తోడు స్తానిక లైన్ మెన్ ల హస్త లాఘవముతో నిర్ణీత సమయంలో మంచినీరు వదలకుండా ప్రజలకు ఇబ్బంది కలుగ చేస్తూ నీటి సరఫరా ఎప్పుడూ అని అడుగుతే తల తిక్కగా సాయంత్రం నాలుగు తర్వాత ఎప్పుడన్నా వదులుతం అని జవాబు చెపుతన్నారని స్థానికులకు తమ బాధను వెళ్ళ బుచ్చారు, కావున హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారు తక్షణమే స్పందించి చాలా కాలంగా ఒకే చోట పని చేస్తున్న వారిని వెంటనే బదిలీ చేయవలసిందిగా బి.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తో లేని యెడల ప్రజల సహకారంతో ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నామని తెలియ జేసినారు. 3. కొన్ని చోట్ల రోడ్ల రిపేర్లు కారణంగా మట్టి కుప్పలు గుట్టలు గుట్టలుగా పోసి ఉండడం వలన రాకపోకలకు, వాహన దారులకు ఇబ్బంది కలుగు తుందనీ, చాలా చోట్ల చెత్త కుప్పలు పోగు చేసి పెట్టడం అందువలన దోమలు విపరీతంగా పెరుగుతున్న కారణముగా ప్రజల ఆరోగ్యం దెబ్బతిని ఇబ్బందుల పాలు అవుతున్నారని కావున మున్సిపాలిటీ వారు స్పందించి మట్టి కుప్పలను మరియు చెత్త కుప్పలను తొలగించాలని కోరుతున్నాము. ఇట్టి కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, కుంభగల్ల ధనరాజ్, బుద్ధోలు బాబు, శ్రీనివాస్ చారి, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, బండమీది మల్లేష్, ఉపేంద్రనాథ్ రెడ్డి, సంఘం శ్రీకాంత్, రాజేంద్ర ప్రసాద్, దిలీప్, బొడ్డు శ్రీధర్, సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరులి

### కెసిఆర్ బాటలోనే ప్రజా పాలన ప్రభుత్వం

### హెచ్ సి యూ భూముల ఆక్రమణ నిలిపివేయాలి

### మొయినాబాద్ మండల సిపిఐ కార్యదర్శి కే శ్రీనివాస్




చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 1 **(నేటి శుభోదయ):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీ యు) కి సంబంధించిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి అన్ని మొయినాబాద్ మండల సిపిఐ కార్యదర్శి కె శ్రీనివాస్ మంగళవారం నాడు మీడియా తో మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ పాలకులు ఈ ఏడాదిన్నర కాలంలో విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారు.ప్రతిష్టాత్మక హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను బలవంతంగా గుంజుకోవడమంటే పేద విద్యార్థుల చదువులను ధ్వంసం చేయడమే.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం భూముల అమ్మకం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కోర్టులకు వరస సెలవుల సమయంలో జీవవైవిధ్యం కలిగిన గచ్చిబౌలి అడవులను వందలాది జెసిబి లు, బుల్డోజర్లతో ధ్వంసం చేయడం అత్యంత అమానుషమైనది.మరోవైపు భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలని శాంతియుత నిరసన తెలిపుతున్న విద్యార్థులపై పోలీసు బలగాల ద్వారా దాడి చేయించడం, వారిని భయభ్రాంతులకు గురిచేయడం హేయమైన చర్యగా హైదరాబాదయూనివర్సిటీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ము కాయడమే.పర్యావరణాన్ని,జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్న ప్రభుత్వ చర్యలను మానుకొని విద్యార్థులతో చర్చించాలి అని ప్రజా పాలనా ప్రభుత్వం అక్రమ అరెస్టుల పైన నిర్బంధాలపైన దృష్టి పెట్టడం కాదు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల మీద దృష్టి పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## బండ్ల గూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సన్నబియ్యం పంపిణి పథకం ప్రారంభించిన ఈ కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దశలవారీగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంలో సక్సెస్ఫుల్ అయిందని బన్ను కూడా జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పద్మావతి తన డివిజన్లో రేషన్ షాపుల్లో ఈ పథకాన్ని ప్రారంభించారు. తన చేతుల మీదుగా ప్రజలకు సన్నబియ్యాన్ని అందజేశారు. సందర్భంగా పద్మావతి పాప యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా నెరవేరుస్తుందని ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు. మార్కెట్లో 60 నుంచి 80 రూపాయలకు కిలో బియ్యం అమ్ముతున్న తరుణంలో పేద మధ్యతరగతి ప్రజలు బియ్యాన్ని కొనలేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయాన్ని తీసుకొని ప్రతి ఆహార భద్రత కార్డు కలిగిన వారికి ఒక్కొక్కరికి ఆరు కిలోలు చొప్పున సన్నబియ్యాన్ని అందజేయాలన్న లక్ష్యాన్ని సీఎం ప్రారంభించారని ఆమె కొనియాడారు. కాలనీ లో సన్నం బియ్యం ప్రజలకు అందించే కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఆకుపాటి వెంకటేష్ (ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు)




నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపురం లో ఈనెల రెండవ తేదీన జరుగు రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు, కార్యకర్తలు, కనిగిరి నియోజకవర్గం అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరూ పాల్గొని శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పామూరు టిడిపి యువ నాయకులు ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు, పామూరు పట్టణ రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో కనిగిరి నియోజకవర్గం డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.



నియోజకవర్గంలో ఇప్పటికే కోట్లాది రూపాయల సిమెంట్ రోడ్లు పనులు, సి ఎస్ పురం మండలంలో భారీ సోలార్ విద్యుత్ ప్లాంట్, దివాకరపురంలో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేసిన డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి పై నియోజకవర్గం లో పార్టీలకతీతంగా అభినందనలు తెలుపుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నీరు కట్టు నాయబ్ రసూల్, పుప్పాల రామ్మూర్తి, గాడి మహేంద్ర, ఇండ్ల నరసింహారావు, సరాబు చంద్ర తదితరులు పాల్గొన్నారు

## వార్షిక లక్ష్యం సాధించిన ఓసీ1 ఉద్యోగులకు అభినందనలు

### గని ఉద్యోగులందరికీ స్పెషల్ ఇన్సెంటివ్ తో ప్రోత్సాహాన్ని అందించాలి -గడ్డం




తిరుపతి యాదవ్, ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి

(నేటి శుభోదయ)పెద్దపల్లి జిల్లా ప్రతినిధి:02: సింగరేణి ఆర్జిత్రి ఏరియా ఓసి1 గని 2024-25 బొగ్గు ఉత్పత్తి వార్షిక లక్ష్యం సాధించినందుకు ఉద్యోగులందరికీ అభినందనలు తెలిపారు. సైట్ ఆఫీస్ లో నిర్వహించిన సమావేశంలో మొదట పదవీ విరమణ పొందుతున్న శివనంది నీ ఘనంగా యాజమాన్యంతో పాటు తోటి ఉద్యోగులు సన్మానించారు. వేసవి తాపంకు ఉద్యోగులకు అందించే మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఐఎన్టీయూసీ ఆర్జి3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డితో పాటు పాల్గొన్న కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గనిలో ప్రతికూల పరిస్థితులు ఎదురైనా, ఏక్విప్మెంట్ మరమ్మతులతో సతాయించినా, ఫైరు సీముల నుండి బొగ్గు వెలికితీతలో శ్రమించి రక్షణతో కూడిన వార్షిక లక్ష్యం 35 లక్షల కోల్ టార్గెట్ సాధించిన ఓసి ఉద్యోగులందరికీ అభినందనలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్యాన్ని చేదించిన ఉద్యోగులకు యాజమాన్యపరంగా స్పెషల్ ఇన్సెంటివ్ తో ప్రోత్సాహన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గని ప్రాజెక్టు అధికారి జె.రాజశేఖర్, అధికారులు కోటయ్య, కోట రమేష్, రఘువరణ్, నాయకులు డీటీరావు, ప్రభాకర్ రెడ్డి, హరికిషన్, బుగ్గాజీ, నరేష్



RNI TELTEL/2024/89620

నేటి
ప్రతి క్షణం - ప్రజల కోసం
# శుభోదయ
తెలుగు దినపత్రిక

GK MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 01, సంచిక 353, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, బుధవారం - 02 - ఏప్రిల్ - 2025 , వెల రూ.5/-

## గుజరాత్ లో విషాదం...
## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి



బనస్కాంత జిల్లా దీసాలో ఘటన

మృతుల్లో మహిళలు, పిల్లలు

పేలుడు ధాటికి పూర్తిగా ధ్వంసమైన కర్మాగారం

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం: యోగి ఆదిత్యనాథ్



పలు పాఠశాలల్లో ప్రాంతీయ భాషలను బోధిస్తున్నట్లు చెప్పిన యోగి

ఇతర భాషలు నేర్చుకుంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న యోగి

స్వార్థపూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాష సూత్రంపై వివాదం రాజేస్తున్నారని విమర్శ

## 900 రకాల మెడిసిన్ ధరలు పెంచిన కేంద్రం, నేటి నుంచి అమల్లోకి పెరిగిన ధరలు



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం నూతన ఆర్థిక సంవత్సరంలో మెడిసిన్ ధరలు అమాంతం పెంచేసింది. కేంద్ర రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని జాతీయ ఔషధ ధరల అథారిటీ 900 పైగా రకాల మెడిసిన్ ధరలను సవరించింది. పెరిగిన ధరలు ఏప్రిల్ 1వ తేదీ నుంచే మిగతా..2లో

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై
# మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి



### కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా..





- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం
- మరోవైపు వర్సిటీ భూములు కాపాడుకుంటామంటూ విద్యార్థులు ఆందోళనలు
- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం
- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి

ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హెచ్‌సీయూలో ఆందోళనపై సీఎం చర్చించారు.

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు. మిగతా..2లో

## ఢిల్లీకి చేరిన కంచ గచ్చిబౌలి భూముల పంచాయితీ..
# కేంద్రం జోక్యం తప్పదా?



- పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని ఎంపీలు కోరారు.
- కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలి
- 'రాష్ట్ర ప్రభుత్వం భూముల చదను పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడుతోంది

హైదరాబాద్ : : కంచ గచ్చిబౌలి భూముల పంచాయితీ ఢిల్లీకి చేరింది. ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు తెలంగాణ బీజేపీ ఎంపీలు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకోవాలని.. కేంద్ర ప్రభుత్వాన్ని తెలంగాణ బీజేపీ ఎంపీలు కోరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను తెలంగాణ బీజేపీ ఎంపీలు కలిశారు. ఎంపీలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్, ధర్మపురి అరవింద్, నగేశ్ కేంద్రమంత్రిని కలిసి ఫిర్యాదు చేశారు.

భూములను రక్షించాలి..

పర్యావరణ, హెరిటేజ్ భూములను రక్షించాలని ఎంపీలు కోరారు. హైదరాబాద్ పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కంచ గచ్చిబౌలి భూములు ఎంతో ప్రయోజనకరం అని వివరించారు. 700 రకాల ఔషధ మొక్కలు, 220 రకాల పక్షులతో ఆ ప్రాంతమంతా అలరారుతోందని చెప్పారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
బుధవారం - 02 - ఏప్రిల్ - 2025

## గుజరాత్ లో విషాదం...

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు... 18 మంది మృతి

న్యూఢిల్లీ : గుజరాత్‌లోని బనస్కాంత జిల్లాలోని దీసాలో ఒక బాణసంచా కర్మాగారంలో నేడు భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 18 మంది మృతి చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. మృతుల్లో మహిళలు, పిల్లలు కూడా ఉన్నారు. పేలుడు ధాటికి కర్మాగారం పూర్తిగా ధ్వంసమైంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. పేలుడు జరిగిన సమయంలో కర్మాగారంలో 30 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. "దీసాలోని బాణసంచా కర్మాగారంలో జరిగిన ప్రమాదం నన్ను తీవ్రంగా కలచివేసింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని ముఖ్యమంత్రి అన్నారు. పేలుడుకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. అయితే, బాణసంచా నిల్వ చేసిన గిడ్డంగిలో బాయిలర్ పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై పలువురు రాజకీయ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## యూపీలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం బోధిస్తున్నాం: యోగి ఆదిత్యనాథ్

న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కొన్ని పాఠశాలల్లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, బెంగాలీ, మరాఠీ తదితర భాషలను బోధిస్తున్నామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వెల్లడించారు. జాతీయ విద్యా విధానంలో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు, కేంద్ర ప్రభుత్వం మధ్య కొన్ని రోజులుగా తీవ్ర వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని పాఠశాలల్లో దేశంలోని ఇతర ప్రాంతీయ భాషలను బోధి స్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల భాషలను బోధిస్తే కొత్త ఉపాధి అవకాశాలు, ఉద్యోగాలు సృష్టిం చవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించారు. స్వార్థ పూరిత రాజకీయ ప్రయోజనాల కోసం త్రిభాషా సూత్రంపై వివాదం రాజేస్తున్నారని ఆరోపించారు. ఇది యువత ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తుందని ఆయన హెచ్చరించారు. యోగి ఆదిత్యనాథ్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత కార్తి చిదం బరం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఉత్తరప్రదేశ్‌లో తమిళంలో పాఠాలు చెప్పడానికి ఎంతమంది ఉపా ధ్యాయులు ఉన్నారనే వివరాలను రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయగలదా? అని ప్రశ్నించారు. అలాగే, తమిళ భాష ను నేర్చుకోవడానికి ఎంతమంది విద్యార్థులు నమోదు చేసుకున్నారో కూడా చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## 900 రకాల మెడిసిన్ ధరలు పెంచిన కేంద్రం, నేటి నుంచి అమల్లోకి పెరిగిన ధరలు

మొదటి పేజి తరువాయి

అమల్లోకి రానున్నాయని జాతీయ ఔషధ ధరల అథారిటీ స్పష్టం చేసింది. గుండె సంబంధిత, డయాబెటిస్, క్రిటికల్ ఇన్ఫెక్షన్లకు సంబంధించిన మెడిసిన్లపై సైతం గరిష్టంగా 1.74 శాతం వరకు ధరలు పెరిగాయి. గత ఏడాదిలో పోలిస్తే ఈ సంవత్సరం WPI 0.00551 శాతం అధికంగా ఉంది.

చట్ట ప్రకారం ప్రతి ఏడాది మెడిసిన ధరల సవరణ

ప్రతి సంవత్సరం టోకు ధరల సూచిక ఆధారంగా NPPA అవసరమైన ఔషధాల ధరలను సవరిస్తుంటుంది. ' ఔషధాల (ధరల నియంత్రణ) చట్టం 2013 నిబంధనల ప్రకారం.. షెడ్యూల్ చేసిన ఔషధాల ధరలు హోల్‌సేల్ ధరల సూచిక ఆధారంగా ఏటా సవరిస్తారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఔషధాల ధరలు 0.00551 శాతం పెరిగాయి. ఇది వార్షిక మార్పు ఆధారంగా ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఔషధాల ధరల నియంత్రణ చట్టం DPCO, 2013 యొక్క పేరా 2(1) లో పేర్కొన్న విధంగా NPPA కొత్త ఔషధాల రిటైల్ ధరను కూడా నిర్ణయిస్తుందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ వెల్లడించారు.

ఔషధ ధరల నియంత్రణ సంస్థ.. 2023లో ఇదే సమయంలో 2024 సంవత్సరంతో పోల్చితే WPI లో వార్షిక మార్పు (ం) 1.74028 శాతం వరకు పెరిగిందని ఓ ప్రకటనలో తెలిపింది. నొప్పి నివారణ మెడిసిన్ డైక్లోఫెనాక్ టాబ్లెట్ రూ.2.09 సీలింగ్ ధరను కలిగి ఉంది. ఇబుప్రోఫెన్ టాబ్లెట్లు దాని 200 mg రూ.0.72, 400 mg డోసేజ్ రూ.1.22 ధర అయింది. యాంటీబయాటిక్ కోసం వాడే అజిత్రోమైసిన్ 250 ఎంజీకి 11.87 రూపాయలు, 500 ఎంజీ గ్రాముల డోసెజ్ ట్యాబ్లెట్ కు రూ.23.98 అయింది.

ఏది ఎంత కాస్ట్లీ అవుతోంది.. కొన్ని ముఖ్యమైన మెడిసిన్

- అమోక్సిసిలిన్, క్లావులానిక్ యాసిడ్ కలిగిన డ్రై సిరప్ ధర ఒక్క ఎంఎల్కు రూ2.09 గా నిర్ణయించారు.,- డైక్లోఫెనాక్ (పెయిన్ కిల్లర్) టాబ్లెట్కు గరిష్ట ధర రూ.2.09 అయింది.,- ఇబుప్రోఫెన్ (పెయిన్ కిల్లర్): 200 mg : టాబ్లెట్కు రూ.0.72, 400 mg టాబ్లెట్కు రూ.1.22.,,- డయాబెటిస్ మందులు (డపాగ్లిఫ్లోజిన్ ం మెట్ఫార్మిన్ హైడ్రోక్లోరైడ్ ం గ్లిమెపిరైడ్) టాబ్లెట్కు రూ.12.74.,- ఎసిక్లోవిర్ (యాంటీవైరల్) టాబ్లెట్ 200 mg : టాబ్లెట్ ధర రూ.7.74, 400 mg: టాబ్లెట్కు రూ.13.90.,

- హైడ్రాక్సీక్లోరోక్విన్ (యాంటీమలేరియల్): 200 mg టాబ్లెట్కు రూ.6.47, 400 mg టాబ్లెట్కు రూ.14.04.,జ్వరం, చెవి, కంటి, ముక్కు, అనస్తీషియా, గుండె, డయాబెటిస్, విటమిన్ టాబ్లెట్ల ధరలు పెరిగాయి. బేర్ మెటల్ స్టెంట్లపై గరిష్ట ధరను రూ. 10,692.69కి సవరించగా.. బయోరిసోర్బబుల్ వాస్కులర్ స్కాఫోల్డ్ / బయోడిగ్రేడబుల్ స్టెంట్, డ్రగ్-ఎలుటింగ్ స్టెంట్ ధర రూ. 38,933.14గా ఫిక్స్ చేశారు.

WPI ఆధారంగా ఔషధ తయారీదారులు ప్రతి ఏడాది గరిష్ట రిటైల్ ధరలను పెంచుకునే అవకాశం ఉంటుంది. ఇందుకోసం వీరు కేంద్రం నుంచి ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ పరిధిలోని NPPA టోకు ధరల సూచిక ఆధారంగా ప్రతి సంవత్సరం అవసరమైన మెడిసిన్ ఉత్పత్తుల ధరలను సవరిస్తుంది. ఈసారి 900 కు పైగా మెడిసిన్ ధరల్ని సవరించారు.ద

## ఢిల్లీకి చేరిన కంచ గచ్చిబౌలి భూముల పంచాయితీ.. కేంద్రం జోక్యం తప్పదా?

మొదటి పేజి తరువాయి

ఈ భూములను రియల్ ఎస్టేట్‌గా మార్చి వేల కోట్లు దండుకోవాలని చూస్తున్నారని ఎంపీలు ఆరోపించారు.

జోక్యం చేసుకోండి.. హెచ్‌సీయూ విద్యార్థులతోపాటు యావత్ హైదరాబాద్ ప్రజలంతా ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని.. ఎంపీలు కేంద్రమంత్రికి వివరించారు. తక్షణమే గచ్చిబౌలి భూముల విషయంలో జోక్యం చేసుకుని.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇటు కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బండి ఫైర్.. 'రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయాలనుకున్న 400 ఎకరాల భూమి అటవీ పరిధిలోనిది. అటవీ లక్షణాలు కలిగిన ఏ భూమినైనా కేంద్ర ప్రభుత్వ ఆమోదం లేకుండా నరికివేయలేమని సుప్రీంకోర్టు తీర్పులున్నాయి. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమికి సంబంధించి హైకోర్టులో కేసు నడుస్తోంది. వట ఫౌండేషన్ అనే ఎన్జీవో దాఖలు చేసిన కేసులో.. ఏప్రిల్ 7 నాటికి కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ భూములను వేలం వేయడం కుదరదు' అని సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ విధ్వంసం.. 'రాష్ట్ర ప్రభుత్వం భూముల చదను పేరుతో కోర్టు ధిక్కరణకు పాల్పడుతోంది. చెట్లను తొలగిస్తూ.. మొక్కలను పీకేస్తూ పర్యావరణ విధ్వంసానికి పాల్పడుతోంది. ఆ భూములను డీఫారెస్టైజేషన్ చేసి.. అమ్మి వేల కోట్లు దండుకోవాలనుకోవడం దుర్మార్గం. గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మించి కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. ప్రజా ప్రయోజనాలకు కాకుండా.. ప్రభుత్వ భూములను అడ్డగోలుగా విక్రయించడాన్ని రేవంత్ రెడ్డి గతంలో వ్యతిరేకించిన సంగతి మర్చిపోయారా? ' అని బండి ప్రశ్నించారు. గుణపాఠం తప్పదు.. 'కంచ గచ్చిబౌలి భూముల విక్రయం కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలకు పరాకాష్ట. తక్షణమే గచ్చిబౌలి భూముల అమ్మకంపై ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. లేనిపక్షంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు' అని కేంద్రమంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు.

## తాగు, సాగునీటికి డోకా లేదు.. క్లారిటీ ఇచ్చిన మంత్రి పొన్నం



మొదటి పేజి తరువాయి

ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. "కొంతమంది నాయకులు కావాలని అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు," అని ఆయన వ్యాఖ్యానించారు. ఎల్ఎండి, మిడ్ మానేరు ప్రాజెక్టులలో తాగునీటి అవసరాలకు తగినన్ని నీటి నిల్వలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఈసారి నీటి నిల్వలు మెరుగ్గానే ఉన్నట్లు ఆయన వివరించారు. కరీంనగర్ మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ప్రాజెక్టు తాగునీటి అవసరాల కోసం తగినన్ని నీటి నిల్వలు ఉంచామని, మిగిలిన నీటిని సాగునీటి అవసరాల కోసం వదులుతున్నట్లు వెల్లడించారు.

నీటి నిల్వలు - గణాంకాలతో స్పష్టత

గత ఏడాది ఇదే రోజున లోయర్ మానేరు డ్యామ్ లో 5.00 టీఎంసీలు ఉండగా, ఈ ఏడాది 5.700 టీఎంసీలు ఉన్నాయి. మిడ్ మానేరు డ్యామ్ లో గత ఏడాది 8.00 టీఎంసీలు ఉండగా, ఈ ఏడాది 9.480 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి. జూలై 31 వరకు లోయర్ మానేరు డ్యాంలో తాగునీటి అవసరాల కోసం 6.90 టీఎంసీలు అవసరం అని ఆయన తెలిపారు. మిడ్ మానేరు డ్యామ్ నుంచి 3.00 టీఎంసీల నీటిని లోయర్ మానేరు డ్యాంకు విడుదల చేస్తున్నామని పేర్కొన్నారు. సాగునీటి అవసరాల కోసం జోన్-2 ఆయకట్టుకు ఈ నెల 6 వరకు 2500 క్యూసెక్కుల నీటిని అందించనున్నట్లు మంత్రి వివరించారు. "కరీంనగర్ మున్సిపాలిటీ, మిషన్ భగీరథ ప్రాజెక్టులకు తాగునీటి కొరత లేదని" మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కొన్ని వర్గాలు కావాలని తాగునీటి సరఫరాపై అనవసరమైన అపోహలు కలిగించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నాయి అని ఆరోపించారు. "ప్రజలు నిజాన్ని అర్థం చేసుకుంటారు, అసత్య ప్రచారాలు చేసే వారికి తగిన బుద్ధి చెబుతారు" అని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం తాగునీటి సమస్యలను ముందస్తుగా అంచనా వేసి తగిన చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని, నిరాధార ఆరోపణలను విశ్వసించవద్దని మంత్రి కోరారు.

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

మూడవ పేజి తరువాయి



సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు. హెచ్‌సీయూలో ఆందోళనపై సీఎం చర్చించారు. ఈ భేటీకి భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క హాజరయ్యారు. హెచ్‌సీయూతో పాటు కీలక అంశాలపై మంత్రుల బృందం చర్చించినట్లు సమాచారం. కాగా, హెచ్‌సీయూలో ఉద్రికత్త నెలకొంది. యూనివర్సిటీ ముట్టడికి సీపీఎం, బీజేవైఎం నేతలు ముట్టడికి ప్రయత్నించారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములకు సంబంధించి మొదలైన వివాదం క్రమంగా ముదురుతోంది. భూములు తమవంటే తమవేనంటూ రాష్ట్ర ప్రభుత్వం, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) వేర్వేరు వాదనలు వినిపిస్తూ 'ప్రకటనల యుద్ధానికి' తెరలేపాయి. మరోవైపు వర్సిటీ భూములు కాపాడుకుంటామంటూ విద్యార్థులు ఆందోళనలు కొనసాగిస్తున్నారు. విపక్షాలు వారి పోరాటానికి మద్దతు పలకడమే కాకుండా, ప్రభుత్వ వైఖరిపై విరుచుకు పడుతున్నాయి. దీంతో రాష్ట్రంలో ప్రస్తుతం కంచె గచ్చిబౌలి భూముల వివాదమే హాట్ టాపిక్‌గా మారింది. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని 2004 లో చంద్రబాబు ప్రభుత్వం ఐఎంజీ అకాడమీకి అ ప్పగించింది. అయితే ఆ కంపెనీకి సామర్థ్యం లేద ని, కంపెనీ బోగస్ అని ఆ తర్వాత వచ్చిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం ఆ కేటాయింపుల్ని రద్దు చేసింది. ఈ రద్దుపై ఐఎంజీ కోర్టును ఆశ్రయించింది. 21 ఏళ్ల పాటు జరిగిన న్యాయపోరాటం త ర్వాత ఆ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆ భూములను ప్రభుత్వం టీజీఐఐసీకు కేటాయించింది. ఆ భూ ములను అభివృద్ధి చేసి పరిశ్రమలకు విక్రయించాల ని టీజీఐఐసీ నిర్ణయించి నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఆ భూములు హెచ్‌సీయూవి అంటూ విద్యార్థులు ఆందోళనలకు దిగడంతో వివాదం మొదలైంది.

## ఇది చరిత్రలో నిలిచే పథకం - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హైదరాబాద్ : సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని, చరిత్రలో నిలిచిపోయే పథకామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కనగల్ మండలం జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో నాలుగు కోట్ల 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని పేర్లు చేర్పించిందన్నారు. రూ. మూడు కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని ఇవ్వనున్నామని తెలిపారు. రూ. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. కనగల్ మండలంలో 20 ఏళ్ల కింద ఒక్కొక్కటి లక్ష రూపాయలతో తాను 500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామని ,ఇప్పుడు మళ్లీ ఐదు లక్షలతో ఇల్లు కట్టిస్తామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఉచిత బస్సు సౌకర్యం కోసం ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణను ఎండబెట్టి ఆంధ్రకు నీళ్లు తీసుకెళ్లిందని, ఎస్ఎల్‌బీసీని పట్టించుకోలేదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 4518 కోట్లు బడ్జెట్లో కేటాయించామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ఎస్ఎల్బీసీ టన్నెల్ మిషన్ చెడిపోతే అమెరికా నుండి తెప్పించి బాగు చేయించి పనులు మొదలుపెట్టినప్పటికీ దురదృష్టవశాత్తు అటు వైపు నుండి టన్నెల్ కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయాయని అన్నారు. సంవత్సరంలోగా టన్నెల్ పూర్తి చేస్తామని తెలిపారు. కనగల్ మండలంలో 80 కోట్ల రూపాయలతో రోడ్ల పనులు చేపట్టడం జరిగిందన్నారు. జి ఎడవెల్లి చెరువు అలుగు గండి మరమ్మతుకు కోటి 30 లక్షల రూపాయలను మంజూరు చేశామని, వారం రోజుల్లో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్, అనూప్ రెడ్డి , నల్గొండ ఆర్డీవోవై. అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, డిసిఓ పత్యా నాయక్,, పంచాయతీరాజ్ ఈ ఈ గిరిధర్, తదితరులు పాల్గొన్నారు .

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటా.. లింగమయ్య కుటుంబానికి వైఎస్ జగన్ భరోసా

అమరావతి : శ్రీ సత్యసాయి జిల్లాలో వైసీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఇటీవల దారుణహత్యకు గురయ్యారు. లింగమయ్య కుటుంబాన్ని మాజీసీఎం జగన్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. అటు లింగమయ్య హత్యతో రాప్తాడు నియోజకవర్గంలో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం పాపిరెడ్డిపల్లిలో హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. లింగమయ్య భార్య, ఆయన ఇద్దరు కుమారులు శ్రీనివాసులు, మురళితో జగన్ ఫోన్‌లో మాట్లాడారు. లింగమయ్య హత్యకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉగాది పండగ రోజు గుడికి వెళ్లి వస్తుండగా.. దారి కాచిన దుండగులు దాదాపు 20 మంది తమ తండ్రిని దారుణంగా హతమార్చారని వారు జగన్‌కు వివరించారు. హత్యకు సంబంధించిన కారణాలను చెప్పారు. పార్టీ తప్పకుండా అండగా ఉంటుందని, ఆదుకుంటుందని జగన్ లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు. అధైర్యపడొద్దని.. వచ్చే వారం తాను స్వయంగా వస్తానని జగన్ చెప్పారు. అయితే.. గ్రామంలో తమకు రక్షణ లేదని, స్థానిక ఎస్ఐ పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ.. తమను భయాందోళనకు గురి చేస్తున్నారని లింగమయ్య కొడుకు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన జగన్.. పార్టీ జిల్లా నేతలు, లీగల్ సెల్‌ను అప్రమత్తం చేస్తామని, వారు తగిన రక్షణ కల్పిస్తారని ధైర్యం చెప్పారు. 'మీ కుటుంబానికి ఏం జరిగినా చూస్తూ ఊరుకోబోం. అండగా నిలుస్తాం. అన్ని విధాలుగా ఆదుకుంటాం. ఏ మాత్రం భయపడొద్దు. ధైర్యంగా ఉండండి' అని జగన్ లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు. అధికార పార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. బీసీ వర్గానికి చెందిన కురుబ లింగమయ్యను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కురుబ లింగమయ్య హత్యను ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని.. కురబ లింగమయ్య హత్యే దీనికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబానికి జగన్ ప్రగాఢ సంతాపం తెలిపారు.టీడీపీ నాయకులపై ఆరోపణలు.. : లింగమయ్య హత్య కేసులో టీడీపీపై ఆరోపణలు ఉన్నాయి. రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ నాయకులే లింగమయ్యను హతమార్చారని ఆరోపించారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ

హైదరాబాద్ : ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసో సియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరిం చారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా. సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జ ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేరిపి నివేదికశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజనిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

## ఏప్రిల్ చివరినాటికి బీజేపీకి కొత్త అధ్యక్షుడు..!

న్యూఢిల్లీ : ఏప్రిల్ చివరి నాటికి భారతీయ జనతాపార్టీకి నూతన జాతీయ అధ్యక్షుడు ఎన్నిక కానున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. రానున్న వారం రోజుల్లో ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పశ్చిమబెంగాల్ సహా మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను ప్రకటించనున్నట్లు సదరు వర్గాలు తెలిపినట్లు జాతీయ మీడియాలో వరుస కథనాలు వస్తున్నాయి. పార్టీ రాజ్యాంగం ప్రకారం.. జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియను ప్రారంభించే ముందు కనీసం సగం రాష్ట్ర యూనిట్లలో సంస్థాగత ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ప్రస్తుతం జరుగుతున్న సంస్థాగత ఎన్నికలు సజావుగా సాగుతున్నాయని పార్టీ వర్గాలు తెలిపాయి. 19 రాష్ట్ర అధ్యక్షుల పేర్లను ప్రకటించిన తర్వాత.. పార్టీ తదుపరి జాతీయ అధ్యక్షుడి కోసం ప్రక్రియ ప్రారంభమవుతుంది. అయితే, ఇప్పటికే 13 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. ఆయా రాష్ట్ర అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రాష్ట్రాల అధ్యక్షుల పేర్లను కూడా ప్రకటించిన అనంతరం పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియను ప్రారంభించనున్నారు. అది ఈ నెల చివరినాటికి పూర్తవుతుందని సమాచారం. ఏప్రిల్ చివరికి జేపీ నడ్డా స్థానంలో కొత్త అధ్యక్షుడు బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కాగా, ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా ఉన్న విషయం తెలిసిందే. 2020లో ఆయన బీజేపీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించారు. ఇక ఇటీవలే కేంద్రంలో ఎన్డీయే కూటమి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నడ్డాను కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడితోపాటు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిగానూ వ్యవహరిస్తున్నారు. ఇక పార్టీ చీఫ్ పదవీకాలం మూడు సంవత్సరాలే. దీంతో ఇటీవలే ఆయన పదవీకాలం ముగిసింది. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నడ్డా పదవీకాలాన్ని పొడిగించారు. బీజేపీ తొలి అధ్యక్షుడిగా అటల్ బిహారీ వాజ్‌పేయి 1980 నుంచి 1986 వరకు పనిచేశారు. లాల్ కృష్ణ అద్వాణి పలుమార్లు పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు. 1986-1990, 1993-1998, 2004-2005 వరకు ఆయన ఆ పదవీ బాధ్యతలు నిర్వహించారు. మురళీ మనోహర్ జోషి 1991 నుంచి 1993 వరకు, కుషబావు ఠాకరే 1998 నుంచి 2000 వరకు, బంగారు లక్ష్మణ్ 2000 నుంచి 2001 వరకు, కె జానాకృష్ణమూర్తి 2001 నుంచి 2002 వరకు, ఎం వెంకయ్యనాయుడు 2002 నుంచి 2004 వరకు, రాజ్‌నాథ్ సింగ్ 2005 నుంచి 2009 వరకు, 2013 నుంచి 2014 వరకు, నితిన్ గడ్కరి 2010 నుంచి 2013 వరకు, అమిత్‌షా 2014 నుంరి 2017 వరకు, 2017 నుంచి 2020 వరకు అధ్యక్షులుగా పనిచేశారు. జేపీ నడ్డా 2020 జనవరి 20న పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికై అప్పటి నుంచి పదవిలో కొనసాగుతున్నారు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు... నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల




మరావతి : నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు. ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.రువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వను ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్ధిదారులకు, ఏప్రిల్ 12న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మూడువేలకు పైగా పట్టాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల ముఖ్యనేతలు, నారా లోకేశ్ భారీ విజయానికి కృషి చేసిన ఆయా గ్రామాల, వార్డుల ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## ఇప్పుడు నేనిచ్చే పింఛన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం: సీఎం చంద్రబాబు

అమరావతి : బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు పేదల సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి పింఛన్లు పంపిణీ చేసిన చంద్రబాబు అనంతరం ప్రజా సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ఇప్పుడు తాను ఇస్తున్న ఫించన్లు ఒకప్పుడు నొక్కిన అన్ని బటన్లకు సమానం అని అన్నారు. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోందని తెలిపారు. గతంలో ఒక నెల పింఛను తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదని, కానీ నేను ఒక నెల పింఛను తీసుకోకపోతే రెండవ లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చానని వి వరించారు. రెండు నెలలు పింఛన్లు తీసుకోనివారు 93,300 మంది ఉన్నారని వెల్లడించారు. డబ్బు మిగుల్చుకోవాలనుకుంటే నెలకు రూ.76 కోట్లు మిగులుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. పేదలకు అండగా ఉండాలని నెలకు అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలోని కోటిన్నర లక్షల కుటుంబాలకు గాను 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో సగటున రెండున్నర కుటుంబాలకు పింఛను ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదని అన్నారు. కొందరికి సంపాదించే దాని కంటే ఎక్కువ ఆదాయం వస్తోందని తెలిపారు. పింఛన్ల పంపిణీ సజావుగా సాగుతోందా? లేదా? అనేది తెలుసుకుంటున్నానని అన్నారు. పింఛన్లు తీసుకోవడం ప్రజల హక్కు... గౌరవంగా పింఛన్లు ఇవ్వాలని సిబ్బందికి చెబుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి నెల 1వ తారీఖునే 98 శాతం పింఛన్లు పంపిణీ చేస్తున్నారని చంద్రబాబు వెల్లడించారు. "పేదరికం లేని సమాజాన్ని చూడాలన్నదే నా జీవితాశయం. అందుకే మార్గదర్శి బంగారు కుటుంబం పేరుతో కొత్త విధానం తీసుకువస్తున్నాం. పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం. ఇంటింటికీ సౌర విద్యుత్ వెలుగులు అందాలి. తాగునీరు, డ్రెయినేజి, వంట గ్యాస్, ఇంటర్నెట్ సహా అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ప్రతి గ్రామం మోడల్ గ్రామం రూపుదిద్దుకోవాలి. ప్రజలే ముందు... ఆ తర్వాతే మిగతా పనులు. ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాను. రాష్ట్ర పునర్ నిర్మాణం చేపట్టే బాధ్యత తీసుకుంటానని గతంలోనే చెప్పాను. గతంలో ఇచ్చిన మాట ప్రకారమే ముందుకెళుతున్నాం" అని వివరించారు. ప్రజావేదికలో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. ఆ గ్రామం టీడీపీ కి కంచుకోట అన్నారు. రాష్ట్రంలో అరాచకాన్ని అరికట్టడానికి పవన్ కళ్యాణ్, బీజేపీ తో కలిసి పోటీ చేసినట్లు ఆయన గుర్తుచేశారు. 43 సంవత్సరాలుగా పార్టీని ఆదుకున్న మీ కోసం కొత్తగొల్లపాలెం వచ్చానని అక్కడి ప్రజలకు తెలిపారు. ఇవాళ పెన్షన్ల పంపిణీలో భాగంగా కొత్తగొల్లపాలెంలో బత్తుల జాలమ్మ ఇంటికి వెళ్లి వితంతు పింఛన్ ను సీఎం చంద్రబాబు అందజేశారు. అలాగే ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్దిదారు సుభాషిణి ఇంటికి వెళ్ళి పింఛన్ అందించారు. సుభాషిణి కుటుంబ సభ్యుల వివరాలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వద్ద మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను చంద్రబాబు పరిశీలించారు. నారా భువనేశ్వరి కోసం చేనేత కార్మికులు నేసిన పట్టు చీర సీఎం చంద్రబాబు 12వేలకు కొనుగోలు చేశారు. అనంతరం ప్రజావేదికలో మాట్లాడిన చంద్రబాబు.. 7 గంటలకే మీ ఇంటి తలుపు తట్టి పింఛన్ ఇస్తున్నామని తెలిపారు. గతంలో ప్రజల సమస్యల్ని మాట్లాడితే దాడులు చేశారని వైసీపీ పాలనను గుర్తుచేశారు. అలాగే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చానని, ఇప్పుడు 63 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నామని తెలిపారు. ఎన్టీఆర్ మొదటి సారి పింఛన్లు పంపిణీ చేశారని, దేశంలో ఎక్కడా లేని విధంగా పింఛన్లు ఇస్తున్నామని చంద్రబాబు గుర్తుచేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారని, మీ బటన్లు అన్నీ నా పింఛన్ తో సమానమంటూ మాజీ సీఎం జగన్ ను ఉద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని చంద్రబాబు ప్రశంసించారు.మనకంటే ధనికమైన రాష్ట్రం తెలంగాణాలో మనకంటే తక్కువ పింఛన్ ఉందన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానో విమర్శించే వాళ్ళు కళ్ళుండి చూడాలన్నారు. అమరావతి రాజధానిని గాడిలో పెట్టామని, 3,4 సంవత్సరాల్లో అమరావతి కి పూర్వ వైభవాన్ని తీసుకువస్తామని తెలిపారు. 2027 కి పోలవరం పూరి చేసి నదులు అను సంధానం చేస్తామన్నారు. విశాఖ ఉక్కుని దివాళా తీయించారని వైసీపీ పాలనపై విమర్శలు గుప్పించారు. విశాఖ ఉక్కుకి 11 వేల కోట్లు నిధులు తీసుకువచ్చామని గుర్తు చేశారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు.విశాఖ కి రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. గతంలో రోడ్లు గుంటలమయంగా మారాయని, హాస్పిటల్ కి వెళ్ళాలంటే రోడ్డుపైనే డెలివరీ అయ్యేదని గుర్తుచేశారు. మరోవైపు ఈ నెలలోనే డిఎస్సీ పూర్తి చేసి స్కూల్స్ ప్రారంభం అయ్యే నాటికి కొత్త టీచర్లను నియమిస్తామన్నారు. వారసత్వంగా తనకు అప్పు వచ్చిందని, 10 లక్షల కోట్లు అప్పు ఉందని చంద్రబాబు గుర్తుచేశారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మే లో ఇస్తానన్నారు. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంది కీ తల్లికి వందనం ఇస్తామని చంద్రబాబు తెలిపారు. నాలుగు నెలలకి ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తానని వెల్లడించారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఇస్తామన్నారు. మే, జూన్ లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకి 20 వేలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చంద్ర బాబు తెలిపారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బులు సంపాదిస్తానన్నారు. అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతా నమని, లండన్ లో అంబేద్కర్ చదువుకోడానికి బిరోడా సాయం చేశారని గుర్తుచేశారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు.. అబ్దుల్ కలామ్ కి అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారన్నారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని, ఇప్పుడు వారి వద్ద 35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయన్నారు. 2029కి రాష్ట్రంలో జీరో పేదరికం చూడాలనేది తన లక్ష్యమని చంద్రబాబు తెలిపారు. సెల్ ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్ ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారని, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామని తెలిపారు. ఐదేళ్లలో ఇళ్ళు లేని అందరికీ ఇళ్ళు కట్టిస్తామన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



కల్హాల్(నేటి శుభోదయ): పట్టణానికి చెందిన ముత్యాల పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా రూ.3,000/- లు గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,టీసినిధి డైరెక్టర్,ఆమనగల్లు సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా రూ.2000/- వేల కలిపి మొత్తం రూ.5,000/- ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రైతు కోఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ,బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి మూడ రవికుమార్,నాయకులు సిద్దిగారి దాసు,సురేష్, తుప్పరి శ్రీశైలం,సోను,సిద్దిగారి మణికంఠ,కరుణాకర్, రాఘవ,శంకర్,విష్ణు,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పామూరు వైసిపి కార్యాలయంలో ఘనంగా జరిగిన గట్ల జన్మదిన వేడుకలు

### గట్ల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు వైసిపి నాయకులు





నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): పామూరు టౌన్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు గట్ల విజయభాస్కర్ రెడ్డి పుట్టినరోజు వేడుకను మండల వైసీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా దుశ్శాలువలు, పూల దండలతో గట్ల ను ఘనంగా సన్మానించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ కార్యక్రమంలో మండలం వైసీపీ సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, కో-ఆప్షన్ సభ్యులు షేక్ నాయబ్ రసూల్,మారారెడ్డి మాలకొండారెడ్డి, పట్టణ మైనారిటీ అధ్యక్షులు నాయబ్ రసూల్, సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు,విద్యార్థి విభాగం అధ్యక్షులు కోదూరి లక్ష్మి నారాయణ రెడ్డి, పాటిబండ ప్రేమ్ కుమార్,మంద మోహన్ రెడ్డి, శ్యామల మాల్యాద్రి రెడ్డి,వై. దానియేలు తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా గట్ల విజయభాస్కర్ రెడ్డి అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## కరువు ప్రాంతంలో సిరులు కురిపించే అపర భగీరథుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

### మల్లె బోయిన బాల బ్రహ్మయ్య

### టిడిపి సీనియర్ నాయకులు తిరగలదిన్నె)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి లాంటి కరువు ప్రాంతంలో వలసలు నివారించి, ఈ ప్రాంత రైతుల భూముల్లో సిరులు కురిపించడానికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో, ప్రపంచ ప్రసిద్ధ రిలయన్స్ సంస్థ వారిచ్చారా పీసీ పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసి, కనిగిరి ప్రాంతాన్ని రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన అభివృద్ధి ప్రదాత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని పామూరు మండలం తిరగల దిన్నె టిడిపి సీనియర్ నాయకులు మల్లె బోయిన బాల బ్రహ్మయ్య, మల్లెబోయిన గురుబ్రహ్మయ్య, బొట్ల నాగార్జున, ఆవుల రవణయ్య తదితరులు అన్నారు. నేడు దివాకరపురం విచ్చేస్తున్న రాష్ట్ర అతిరథ మహారథులు ,మంత్రులకు, టిడిపి సీనియర్ నాయకులకు, కూటమి నాయకులకు స్వాగతం పలుకుతున్నట్లు వారు తెలిపారు

## కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని అందజేస్తుంది



(నేటి శుభోదయ): కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలకు ఉచిత రేషన్ బియ్యాన్ని అందజేస్తుందని మన రాష్ట్రంలో కూడా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఐదు కిలోల చొప్పున ఉచిత బియ్యం అందజేస్తుందని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు తామే ఉచితంగా అందజేస్తున్నామని ప్రకటించుకోవడం దురదృష్టకరమని కిస్మత్పూర్ మాజీ ఉపసర్పంచ్ బిజెపి సీనియర్ నాయకుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆరోపించారు. కేంద్రం ప్రతి ఒక్కరికి 5 కిలోల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం కిలో చొప్పున మొత్తం ఆరు కిలోల సన్నబియ్యాన్ని అందజేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న ఈ పథకానికి రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు తామే చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు మోడీ ప్రభుత్వం కరోనా సమయం నుండి ఉచితంగా ఈ పథకాన్ని అందిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక్క కిలో బియ్యం ఇచ్చి తామే అందిస్తున్న అని ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలన్నారు

## శివాజీ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

### వేసవికాలం ప్రజల దహార్తి తీర్చడానికి చలివేంద్రం ప్రారంభం






తలకొండపల్లి(నేటి శుభోదయ): తలకొండపల్లి మండలం గట్టుఇప్పలపల్లి గ్రామంలో శివాజీ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. గ్రామ ప్రజలకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.



మంగళవారం మజ్జిగ దాత మంచన మాణిక్యం, కుమారులు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శాఖ కార్యవాహ మాట్లాడడం జరిగింది.వివిధ గ్రామాల నుండి వస్తున్న ప్రజలకు ఎండకు వారి దాహం తీర్చుట కొరకు మా శాఖ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం త్రాగునీరు అందించడం జరుగుతుందని, సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని శివాజీ శాఖ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు,గ్రామ యువకులు,శివాజీ పరివార్ సభ్యులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మిస్తే అనేక ప్రయోజనాలు

### రియల్ ఎస్టేట్ ధర పెంచేందుకు ఎమ్మెల్యే కుట్రలు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్-01( నేటిశుభోదయ దినపత్రిక): మంథని ఎమ్మెల్యే తన బందువర్గ ప్రయోజనాల కోసమే గోదావరినదిపై రూ.300కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మంగళవారం సాయంత్రం మంథని గోదావరినది తీరంలో బ్రిడ్జి



నిర్మాణం జరిగే ప్రదేశంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంచిర్యాల జిల్లా శివ్వారం నుంచి మంథని గోదావరినదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టనున్నారని తెలిపారు. అయితే గోదావరినదిపై నిర్మించే బ్రిడ్జితో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, కేవలం ఎమ్మెల్యే బంధువర్గం ప్రయోజనాల కోసమేనన్నారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని కూచిరాజ్‌పల్లి సమీపంలో ఎమ్మెల్యే బంధువైన సీఎల్ రాజంకు 50ఎకరాల భూములు ఉన్నాయని,



రియల్ ఎస్టేట్‌లో వాటి ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారన్నారు. మంథని గోదావరినది నుంచి కూచిరాజ్‌పల్లి వద్దనే రోడ్డు కలుస్తుందని, ఎక్కడా హైవేకు కనెక్ట్ లేదన్నారు. బ్రిడ్జి నిర్మిస్తే శివ్వారం వెళ్లిన ప్రజలకు అక్కడినుంచి చెన్నూర్ వెళ్లాలంటే సుమారు 20కిలో మీటర్ల మేర వెళ్లాల్సి ఉంటుందన్నారు. అయితే గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సిరిపురం వద్ద గోదావరనదిపై పెద్ద వంతెన నిర్మించారని, ప్రస్తుతం ఆ వంతెనపై నుంచి రాకపోకలు సాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో మంథని నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి మేలు జరుగదన్నారు. కేవలం బంధు మిత్రులు తప్ప ఎలాంటి వ్యాపారలావాదేవీలు అటువైపు లేవన్నారు. వేలాలలో ఉన్న ఎమ్మెల్యే బంధువులతో పాటు సీఎల్ రాజం రియల్ ఎస్టేట్ భూముల ధరలు పెంచేందుకే ఈ బ్రిడ్జి అన్నారు. అయితే తాము ఈ ప్రాంత ప్రజల అవసరాలను గురించి ఆనాడే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, అనేక ఏండ్ల క్రితం అడవిసోమన్‌పల్లి వద్ద స్వర్గీయ మాజీ ప్రధాని నిర్మించిన బ్రిడ్జి ప్రస్తుతం శిథిలావస్థలో ఉందన్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితుల్లో అడవిసోమన్‌పల్లి బ్రిడ్జి ఉందని, ఆ బ్రిడ్జికి ఏదైనా ప్రమాదం జరిగితే రాకపోకలు నిలిచిపోయే ప్రమాదం ఉందన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు 40ఏండ్లుగా ఒకే కుటుంబానికి ఓట్లు వేసి అవకాశాలు కల్పిస్తే కనీసం ప్రజల అవసరాలను గుర్తించడం లేదన్నారు. మంథనిలో పుట్టిన వాళు నాయకులు అయితేనే గొప్పగా ఆలోచన చేస్తారని, అలాంటి వాళ్లకు అవకాశం ఇస్తే ఇప్పటికే మంథని ఆకాశం అంత అభివృద్ధి చెంది ఉండేదన్నారు. సీఎల్ రాజం, మంథని ఎమ్మెల్యే కుమ్మక్కై కుట్ర చేసి రూ.300కోట్ల ప్రజాధనం వృధా చేసేందుకు చూస్తున్నారని ఆయన వివరించారు. ప్రతిసారి ఓట్లు వేసి గెలిపించే మంథని ప్రజల గురించి ఆలోచించి ఉంటే బోయిన్‌పేట, గొల్లగూడెం, కూచిరాజ్‌పల్లి వాసులకు మేలు జరిగేలా రింగ్‌రోడ్డు నిర్మించాలన్నారు. అలాగే ఈ ప్రాంత ప్రజలపై ఎమ్మెల్యేకు చిత్త శుద్ధి ఉంటే ఆరెంద మానేరుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలనే ఆలోచన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శివ్వారం వద్ద నిర్మించే బ్రిడ్జితో ఎలాంటి ప్రయోజనాలు లేవనే విషయాన్ని గ్రహించాలని, కేవలం ఎమ్మెల్యే బంధువుల భూముల ధరల పెంపుకేననే విషయాన్ని ప్రజలు గుర్తించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశం లో మాజీ కౌన్సిలర్ సమ్మయ్య, అరెల్లి కుమార్, తగరం శంకర్ లాల్, డ్రైవర్ స్వామి, శంకర్ గౌడ్, ఆకుల రాజబాబు, జంజర్ల శేకర్, రవీందర్,గట్టయ్య,శ్రీనివాస్,బీఆర్ ఎస్ పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



తలకొండపల్లి(నేటి శుభోదయ): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని తలకొండపల్లి మండల కేంద్రంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నరసింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ ,డీసీసీ కార్యదర్శి రవీందర్ యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ కృష్ణ, కల్వకుర్తి కాంసెస్సీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేష్, తలకొండపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సభవాట్ రాజేందర్, అలాగే కాంగ్రెస్ నాయకులు తుమ్మ నరసింహ, యాదగిరి మల్లేష్,గణేష్,సురేష్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా



పులిచెర్ల,ఏప్రిల్ 01 ,(నేటి శుభోదయ)- తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తగిన గౌరవం గుర్తింపు ఇచ్చి గుండెల్లో పెట్టుకుంటానని పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. సదుం, చింతపర్తివారి పల్లెలో మంగళవారం చల్లా రామచంద్రారెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వైసీపీ సీనియర్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు టిడిపిలో చేరిన వారికి చల్లా రామచంద్రారెడ్డి సాదరంగా స్వాగతం పలికి పార్టీ కండువాలు కప్పారు. టిడిపిలో చేరిన శ్రీకాంత్ రెడ్డి వారి అనుచరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి పథకాలను చూసి టిడిపిలో చేరుతున్నామని పార్టీని బలపేతం చేసి సదుం మండలంలో రెప రెప లాడిస్తామని అన్నారు. గ్రామానికి విచ్చేసిన చల్లా రామచంద్రారెడ్డి కనీ విని రీతిలో గజమాలలు, పూల జల్లుల నడుమ అఖండ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి ప్రసాద్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి




పులిచెర్ల,ఏప్రిల్ 01 ,(నేటి శుభోదయ): - పులిచెర్ల లో మహిళా రైతు సుమిత్ర సేంద్రియ పద్ధతిలో సాగుచేసిన పంటలను మంగళవారం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు పరిశీలించారు. ఈ సందర్భంగా సేంద్రియ వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు . సేంద్రియ వ్యవసాయ సాగుతూ పండించిన పంటలు. కూరగాయలు భుజించాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని అన్నారు రైతులు నవధాన్యాల సాగుకు ముందుకు రావాలని తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు వచ్చి మంచి లాభాలు చేకూరుతాయని అన్నారు. వేరుశనగ సాగు చేసే రైతులు అంతర్ పంటల సాగు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో సేంద్రియ వ్యవసాయ సిబ్బంది గురు ప్రసాద్, రమేష్. ముని చంద్ర. సుమిత్ర. రెడ్డి వాణి రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి



పులిచెర్ల,ఏప్రిల్ 01 ,(నేటి శుభోదయ): - గ్రామాలలో భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.మంగళవారం కలకడ లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పెండ్లిమర్రి వాండ్ల పల్లెలో సర్వేనెంబర్ 984/4లో ఉన్న 0.04 సెంట్ల భూమిని తన పేరుతో ఆన్లైన్ చేయాలని వై.సుబ్బమ్మ ఇటీవల పిజిఆర్ఎస్ లో దరఖాస్తు సమర్పించారు. ఈ సందర్భంగా సదరు అంశంపై తాసిల్దారు, రెవెన్యూ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటించి, రికార్డులను పరిశీలించి, దరఖాస్తుదారురాలుతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. సదరు భూమి వివాదంలో ఉందని తాసిల్దారు కలెక్టరుకు వివరించారు. ఇరు పార్టీలను పిలిపించి సామరస్యంగా సమస్యను పరిష్కరించాలని తాసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. అనంతరం వివిధ అంశాలలో పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఫణికుమార్, ఆర్ఐ, మండల సర్వేయర్, వీఆర్వో, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

### - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉదేశ్యం - ఎమ్మెల్యే




కేశంపేట(నేటి శుభోదయ): కేశంపేట మండల కేంద్రంలో ఈ రోజు ఉదయం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని షాద్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా కేశంపేట్ మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద రేషన్




కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... దేశంలో ఎక్కడ లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయం అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడం మా ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గూడా వీరేశం, బ్లాక్ అధ్యక్షులు జగదీశ్వర్,మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీధర్ రెడ్డి,బీసా కరుణాకర్ రెడ్డి,సురేష్ రెడ్డి,పర్వతాలు,రామ్ రెడ్డి,బిసి సెల్ అధ్యక్షులు రావుల పెంటయ్య , కోడూరు రాములు,పల్లె ఆనంద్, మరియు వ్యవసాయ కమిటీ డైరెక్టర్లు కర్ణాకర్ రెడ్డి ,భాస్కర్ గౌడ్ ,ఎస్ సి సెల్ అధ్యక్షులు భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రూప్ల నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి యాదవ్, తుమ్మల గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రకాశ్, యువజన ఉపాధ్యక్షులు ఆవ రాఘవేందర్,మహిళా నాయకురాలు అనసూయ,రేణుక,నర్సమ్మ, చెన్నమ్మ,ముత్యాలమ్మ, పాండు, నాగేష్, పవన్ కుమార్,శ్రీకాంత్ రెడ్డి, నరసింహ,ప్రకాశ్ చారి,వెంకటేష్, భీమయ్య, సురేష్, లింగం, మల్లేష్ గౌడ్, మల్లేష్, రాజేష్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక

### రాష్ట్ర అధ్యక్షుడు ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో




ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 (నేటి శుభోదయ): ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే గౌ శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ తేదీ 02-04-2025 బుధవారం రోజున ఉదయం 10 గంటలకు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శెరిగూడ లిగాంధీ విగ్రహం వద్ద నిరాహార దీక్ష ఏర్పాటు చేయడం జరిగినది. కావున ఇట్టి కార్యక్రమం లో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల ఆర్.ఎం.పి పి ఎం పి వైద్యులు నియోజికవర్గం లోని మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజక వర్గ , మండల, మున్సిపాలిటీ, గ్రామ స్థాయి అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు మరియు ఎంఆర్ర్ కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, ప్రింట్ - ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని నిరాహార దీక్ష ను విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరుతున్నాను. గౌ ఎమ్మెల్యే శ్రీ,,మాల్ రెడ్డి రంగారెడ్డి గారికి మంత్రి పదవి రావాలి అనుకునే ప్రతి ఒక్కరూ ఈ నిరాహార దీక్ష కు వచ్చి వారి మద్దతు తెలియజేయాలని కోరుతున్నాను

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయం



పులిచెర్ల,ఏప్రిల్ 01 ,(నేటి శుభోదయ)- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి ఎన్టీఆర్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రొంపిచర్ల, పెద్ద గొట్టిగల్లు గ్రామం పంచాయతీ నందు పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జివర్యులు శ్రీ చల్లా రామచంద్రారెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ఆశయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో కురభ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ,రవి నాయుడు. ఓబులేశ్వర్ రెడ్డిఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షపాతి కాంగ్రేస్ ప్రభుత్వం

**ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం ........**

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ తులేకలన్( పెత్తుల్ల) గ్రామంలో మంగళవారం ఉదయం సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ .**



ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 1 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా "గౌరవ ఇబ్రహీంపట్నం %మీూా% శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశాల మేరకు" మంగళవారం ఉదయం తులేకలాన్(పెత్తుల్ల) గ్రామంలో రేషన్ షాప్ వద్ద రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం అందించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ఇబ్రహీంపట్నం మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ ప్రారంభించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ కార్యక్రమాన్ని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టడం గర్వించదగ్గ విషయమన్నారు.పేద ప్రజలు గుండె చప్పుడు మన ప్రజా ప్రభుత్వం అన్నారు.ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిచడమే మన ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రేషన్ డీలర్ కోడూరి శ్రీశైలం కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు దాచాపల్లి సాయి పెండ్గైలా గణేష్ కోడూరి మహేష్ మరియు గ్రామ పెద్దలు.గజ్జల సామెల్ చింతకింది రాజు .మహిళలు..యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కేశంపేట మండలం కాంగ్రెస్ పార్టీ నూతన మహిళా కమిటీ ఎన్నికలి

**నూతన మండల కాంగ్రెస్ అధ్యక్షురాలుగా గుండె రాణి ఎన్నిక**



కేశంపేట(**నేటి శుభోదయ**): కేశంపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ కమిటీ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం వివిధ గ్రామాల మహిళా నాయకులందరూ కలిసి నూతన మహిళ కమిటీ అధ్యక్షులను ఎన్నుకున్నారు.కేశంపేట మండలం నూతన మహిళా అధ్యక్షురాలుగా గుండె రాణి,ఉపాధ్యక్షులుగా అస్మా, ప్రధాన కార్యదర్శిగా అరుణ, కార్యదర్శిగా లక్ష్మీదేవి ,కోశాధికారిగా నర్సమ్మ ,మండల గౌరవ అధ్యక్షులుగా చిర్ర చెన్నమ్మను ఏకగ్రీవంగా కేశంపేట మండల కాంగ్రెస్ మహిళా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వివిధ మండల మహిళా నాయకురాలు లలిత సుజాత సువర్ణ యాదమ్మ మానెమ్మ అరుణమ్మ చెన్నమ్మ ముత్యాలు అస్మా రాణి లక్ష్మీదేవి పాల్గొన్నారు

# సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది!

**మోడీ సన్న బియ్యం పథకం మనిషికి మొత్తం 6కిలోలు**

**5కిలోలు కేంద్రం ఇస్తుంది 1కిలో రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది**

**ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రనికి సన్న బియ్యం పంపిణీకి 10,000 కోట్ల రూపాయలు కేంద్రం సహాయం**



తలకొండపల్లి(**నేటి శుభోదయ**): తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభం నాయకులు మాట్లాడుతూ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడి కరోనా కష్ట కాలంలో ఉచితంగా ఐదు కిలోల బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం చేయడం జరిగింది.కరోనా కష్ట కాలం నుండి కూడా2029 సంవత్సరం వరకు కూడా అంత్యోదయ కళ్యాణ అన్న యోజన పథకం కింద ఉచితంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రతీ సంవత్సరం 10,000 వేల కోట్ల రూపాయలు కేంద్రం ప్రభుత్వం నిధులు.అదేవిధంగా 40 రూపాయలు బియ్యానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తే కేవలం 10 రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది.తెలంగాణలో అన్ని రేషన్ కేంద్రాలలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సన్న బియ్యం పంపిణీ వివరాలు దగ్గర ఫ్లెక్స్ రూపకంగా పెట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. ప్రజలందరూ సన్నబియ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని లబ్ధి పొందాలని అదేవిధంగా రేషన్ షాపుల్లో దానికి సంబంధించిన స్లిప్పులు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా చంద్రదన బిజెపి గ్రామ కమిటీ తరపున నరేంద్ర మోడీ గారికి ప్రత్యేక ధన్యవాదములు తాజామాజీ సర్పంచ్ కుమార్, రేషన్ డీలర్ రవీందర్ రెడ్డి, రాజు యాదవ్, కుమ్మరి యాదయ్య, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉద్యాన శాఖ ద్వారా రాయితీలో మామిడి కవర్లు



పులిచెర్ల,ఏప్రిల్ 01 ,(నేటి శుభోదయ):- మామిడికి కవర్లు కట్టుకుంటే కాయ నాణ్యత పెరిగి మార్కెట్లో మంచి ధర లభిస్తుందని చిన్నగొట్టిగల్లు ఉద్యానవన శాకాధికారిణి శివకుమారి తెలిపారు. ఉద్యానవన శాఖ అధికారిణి మాట్లాడుతూ చీడపీడల ఉధృతి ప్రతి సంవత్సరం పెరుగుతున్నదని దీనివలన కాయ నాణ్యత తగ్గిపోతుందని అన్నారు. మామిడి రైతులు మామిడికాయలకు మంచి ధర పలకాలంటే మామిడికి కవర్లు కట్టుకోవాలని, ఉద్యానవన శాఖ ద్వారా ఎకరానికి 4000 రూపాయలు చొప్పున మామిడి కవర్లకు రాయితీ అందిస్తున్నామని తెలిపారు. గరిష్టంగా హెక్టరుకు పదివేల రూపాయలు చొప్పున మామిడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు వివరాలకు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం ఇన్చార్జిలను, ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని అధికారిణి శివకుమారి సూచించారు.

# హెచ్ సి యూ భూముల వేలాన్ని ఆపాలి



**విద్యార్థులపై పోలీసులు దౌర్జన్యాన్ని ఖండిస్తున్నాం**

**గోరెంకల నర్సింహ్మా జిల్లా కన్వీనర్**

**రంగారెడ్డి జిల్లా చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ..**

ఇబ్రాహీం పట్నం ఏప్రిల్ 1(నేటి శుభోదయ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని చేతి వృత్తిదారుల సమన్వయ రంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఖండిస్తుందని ఇబ్రహీంపట్నంలోని ప్రజా సంఘాల కార్యాలయం నుండి చేతి వృత్తిదారుల సమన్వయ రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గోరెంకల నర్సింహ్మా పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేసి అరెస్టులు చేయడం హేయమైన చర్య అని మండి పడ్డారు. అరెస్టు చేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ప్రకృతి పర్యావరణాన్ని కాపాడల్సిన ప్రభుత్వమే ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగడితే ప్రజల ఆస్తులకు రక్షణ ఎక్కడ ఉంటుందని విమర్శించారు. విద్యార్థులపై పోలీసులు దురుసుగా ప్రవర్తించడం ద్వారా ఎస్ఎఫ్ఐ నాయకుడు నవీన్ మరికొందరు విద్యార్థులకు బలమైన గాయాలయ్యాయని చెప్పారు. తక్షణమే హెచ్ సి యు భూముల వేలాన్ని ఆపాలని, అక్రమంగా అరెస్టు చేసిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర మంత్రి నారా లోకేష్ రానున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రకాశం ఎస్ పి ఏ ఆర్ దామోదర్






నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పీసీ పల్లి): ప్రకాశం జిల్లా, పిసి పల్లి మండలం, దివాకరపల్లె గ్రామం వద్ద ఏర్పాటు చేయనున్న రిలయన్స్ సీబీజీ ప్లాంట్ భూమి పూజ కార్యక్రమానికి నేడు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ మరియు తదితరులు విచ్చేయుచున్న సందర్భంగా మంగళవారం జిల్లా ఏ ఆర్ దామోదర్ బందోబస్తు విధులలో పాల్గొనబోయే పోలీసు అధికారులు, సిబ్బందితో సభా వేదిక వద్ద బ్రీఫింగ్ సమావేశాన్ని నిర్వహించి బందోబస్తు విధులపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ప్రారంభం నుండి ముగిసింతవరకు బందోబస్తు విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్పీ బందోబస్తును గూర్చి మాట్లాడుతూ బందోబస్తు విధులలో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన స్థలానికి, నిర్దేశించిన సమయానికి విధులకు హాజరై ఉండాలని,హెలిప్యాడ్, వి.ఐ.పి రూట్ బందోబస్త్, సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రదేశాలలో భద్రతాపరమైన అంశాలపై సంబంధిత అధికారులకు పలు సూచనలు తెలియచేసారు. ఎక్కడ అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సిబ్బంది అందరూ తమకు కేటాయించిన పాయింట్ల వద్ద అప్రమత్తంగా మెలగాలని సూచించారు. బయట నుండి వచ్చే వాహనాలు కేటాయించిన స్థలాలలోనే పార్కింగ్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశించారు. ముందుగా పిసిపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ సందర్శించి, స్టేషన్ స్థితిగతులు, స్టేషన్ ఆవరణాన్ని,గదులను, మహిళా సహాయక కేంద్రం మరియు పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణ రికార్డులు మరియు పలు రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. మహిళల భద్రత విషయంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, మహిళలు/పిల్లలపై జరిగే అకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వెంట ఏఎస్పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, మార్కాపురం డిఎస్పీ నాగరాజు, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి,ఆర్ఐ రమణారెడ్డి, పిసిపల్లి ఎస్సై కోటయ్య, కనిగిరి ఎస్సై శ్రీరామ్ మరియు సిబ్బంది ఉన్నారు.





# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 01, (నేటి శుభోదయ): శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు విచ్చేసే ప్రముఖులకు, భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరు ఇబ్బందులు పడకుండ మొట్ట మొదటిసారిగా ఫాగ్ మీస్ట్ ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని కళ్యాణాన్ని తిలకించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం



భద్రాచలంలోని స్వామి వారి కళ్యాణం జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణం కొరకు జరుగుతున్న ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన పరిశీలించారు. వివిఐపీలు, వీఐపీలు మరియు భక్తులు కూర్చొని స్వామి వారి కళ్యాణం అందరికీ కనిపించేలా తిలకించే విధంగా ప్రదేశాలను సెక్టార్లవారీగా ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు వి వి ఐ పి, విఐపి లతోపాటు దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా కళ్యాణం, పట్టాభిషేకం వీక్షించడానికి మిథిలా స్టేడియం లోని సౌకర్యాలు ఈనెల 5వ తారీఖు వరకు పూర్తి పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, భక్తులకు మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ మరియు వై టి సి, స్వచ్ఛంద సంస్థల ద్వారా భద్రాచలంలోని స్వామివారి కళ్యాణ మండపంతో పాటు ముఖ్య కూడళ్ళలో వాలంటీర్స్ ద్వారా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని, వచ్చే భక్తులు భద్రాచలం



పట్టణాన్ని కలుషితం చేయకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని ఎక్కువ శాతం పేపర్ బ్యాగులను ఉపయోగించాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భద్రాచలం పట్టణంలో మరియు గోదావరి ఘాటు దగ్గర, టౌన్ పాయింట్లలో టాయిలెట్లు ఏర్పాటు చేశామని, భక్తులు సెద తీరడానికి అన్నిచోట్ల టెంట్లు, చలువ పందిళు నిర్మాణం చేపట్టామని, భక్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా డస్ట్ బిన్లు ఏర్పాటు చేశామని, పంచాయతీ సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా అన్నిచోట్ల సిబ్బందిని అందుబాటులో ఉంచామని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి దర్శనాన్ని చేసుకొని తీర్థ ప్రసాదాలు అందుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అధికారులందరూ మీకు సహాయ సహకారాలు అందిస్తారని, భక్తులు కూడా తొందరపడకుండా అధికారుల సూచనలు పాటించి వారికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి,తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో గన్యా, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం, ఏప్రిల్ 1, (నేటి శుభోదయ): భద్రాచలం మండలంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో ఈరోజు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సన్నం బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఇది పేద ప్రజల ప్రభుత్వం అని మరో మారు నిరూపించారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు




## ప్రమాదవశాస్తూ రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



రాథోడ్ (నేటి శుభోదయ)బోనకల్, ఏప్రిల్ 01 :- ప్రమాదవశాత్తు రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం తెల్లవారుజామున బోనకల్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. జిఆర్పిఎఫ్ ఎస్ఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.... బోనకల్ రైల్వే స్టేషన్ పరిధిలో రెండో నెంబర్ ప్లాట్ఫారం చివరి భాగమున మధిర వైపు వెళుతున్న ఎగువ లైన్ ట్రాక్ కిలోమీటర్ నెంబర్ 512 వద్ద గుర్తుతెలియని పురుషుడు (35) రైలు పట్టాలు దాటుతూ ప్రమాదవశాస్తు సింహపురి ఎక్స్ప్రెస్ రైలు ఢీకొనడంతో మరణించాడు. మృతిని ఎత్తు 5 అడుగుల 6 అంగుళాలు, చామన చాయ, కోల ముఖము, నల్లని వెంట్రుకలు, నల్లని గడ్డను కుడి ఛాతిపై పుట్టుమచ్చ కలదని తెలిపారు. మృతునికి సంబంధించిన అడ్రస్సు ఎలాంటి ఆధారాలు లభించలేదని అన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించుటకు అన్నం సేవా ట్రస్ట్ అధినేత అన్నం శ్రీనివాసరావుకు సమాచారం ఇవ్వగా వారి బృందంతో వాహనం తీసుకొని ప్రమాద స్థలముకు వచ్చి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు ఆయన తెలిపారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించినచో ఈ క్రింది నెంబర్లకు 9848114202, 8712658589 నంబర్లకు సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

## తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఏఐ ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించిన కేర్ హాస్పిటల్స్




సాధనాల వీరేంద్ర **(నేటి శుభోదయ):** కూకట్పల్లి ఏప్రిల్ 1,2025.: తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్‌లోని రోగులకు న్యూరో, మూత్ర సంబంధిత, జీర్ణాశయ సంబంధిత సమస్యలకు నాన్-ఇన్వేసివ్ చికిత్స అందించేందుకు కేర్ హాస్పిటల్స్ నూతన చికిత్సా విధానాన్ని ప్రారంభించింది. హైదరాబాద్, 01 ఏప్రిల్ 2025: ఆరోగ్య సంరక్షణలో ప్రముఖ సంస్థ అయిన, కేర్ హాస్పిటల్స్, జోగో హెల్త్‌తో కలిసి, కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత నాన్-ఇన్వేసివ్ చికిత్సను ప్రారంభించింది. ఈ వినూత్న చికిత్సా విధానం ప్రత్యేకంగా న్యూరో, యూరో మరియు గాస్ట్రో సంబంధిత సమస్యల కోసం రూపొందించబడింది. అమెరికాలో అభివృద్ధి చేయబడిన జోగో హెల్త్ సాంకేతికత, ప్రత్యేకమైన వేరబుల్ ఎలక్ట్రో మయోగ్రాఫీ (ఈఎంజీ) సెన్సార్లు, కృత్రిమ మేధస్సు, మరియు తక్షణ బయోఫీడ్‌బ్యాక్ ద్వారా నరాల పనితీరును మెరుగుపరిచేలా రూపొందించబడింది. హార్వర్డ్ మెడికల్ స్కూల్ మరియు మయో క్లినిక్‌తో పరిశోధనల ద్వారా పరీక్షించబడిన ఈ సాంకేతికత ఇప్పటికే అమెరికా, కెనడా మరియు ఆసియాలోని ప్రముఖ ఆసుపత్రుల్లో ఉపయోగంలో ఉంది. కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ అఫ్ మెడికల్ సర్వీసెస్, డాక్టర్ నిఖిల్ మాథుర్ మాట్లాడుతూ, "జోగో హెల్త్‌తో కలిసి పని చేయడం వల్ల రోగులకు మెరుగైన చికిత్స అందించగలుగుతున్నాం. ఇది నాన్-ఇన్వేసివ్, సమర్థవంతమైన మరియు అందుబాటులో ఉండే చికిత్సా విధానం," అని తెలిపారు. కేర్ హాస్పిటల్స్ జోనల్ సీఓఓ శ్రీ బిజు నాయర్ మాట్లాడుతూ, "కేర్ హాస్పిటల్స్‌లో, మేము ఎప్పటికప్పుడు నూతన వైద్య సాంకేతికతలను రోగులకు అందించేందుకు కృషి చేస్తున్నాం. జోగో హెల్త్ కృత్రిమ మేధస్సు ఆధారిత చికిత్సతో, చికిత్సా విధానాల్లో కొత్త మార్పులు తెచ్చాం. ఇది శస్త్రచికిత్సల అవసరాన్ని తగ్గించి, రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది" అని తెలిపారు. జోగో హెల్త్ సహ వ్యవస్థాపకులు మరియు ప్రెసిడెంట్ శ్రీ శివ నటరాజ్, మాట్లాడుతూ, "కేర్ హాస్పిటల్స్‌తో కలిసి పని చేయడం ఆనందంగా ఉంది. మా సాంకేతికత ద్వారా, రోగుల రికవరీ వేగంగా జరిగే అవకాశం ఉంది" అని అన్నారు. హైదరాబాద్, బంజారా హిల్స్ లోని కేర్ హాస్పిటల్స్ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ ఆకాశ్ చౌధరి (క్లినికల్ డైరెక్టర్ మరియు సీనియర్ కన్సల్టెంట్ గాస్ట్రోఎంటరాలజీ), డాక్టర్ ఊమేశ్ టీ (క్లినికల్ డైరెక్టర్ మరియు సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజీ), డాక్టర్ పి. వంశీ కృష్ణ (సీనియర్ కన్సల్టెంట్ మరియు హెచ్.ఓ.డీ. యూరోలాజీ), వారి బృందం, విభాగాధిపతులు మరియు సీనియర్ డాక్టర్లు మరియు జోగో హెల్త్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెంటా ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ టిడిపి యువ నాయకులు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య యువజన విభాగాల ఉపాధ్యక్షులు, ఫైర్ బ్రాండ్ మెంటా నరసింహారావు జన్మదిన వేడుకలు కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కనిగిరి ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి నాయకులు మెంటా నరసింహారావుని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర మాటే వేదవాక్కుగా పాటిస్తూ, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న మెంటా నరసింహారావు కు ఉజ్వల భవిష్యత్తు ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో వై నర్సారెడ్డి, కొలపర్తి మారుతి కుమార్, పైడిమర్రి శ్రీను, కోట సురేష్ బాబు, పిడుగు శ్రీనివాసులు, పాలపర్తి రమణయ్య, వేముల రాజు తదితరులు పాల్గొన్నారు



## మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంను పరామర్శించిన



### సొసైటీ అధ్యక్షుడు మాదినేని

రాథోడ్ (నేటి శుభోదయ)బోనకల్, ఏప్రిల్ 01 :- మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సత్తుపల్లి వెళ్తుండగా అదుపుతప్పి ప్రమాదానికి గురైంది.కారులో ప్రయాణిస్తున్న నాగభూషణం మరియు అతని భార్యకు స్వల్పగాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న బోనకల్లు మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన లక్ష్మీపురం సొసైటీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు, మంగళవారం వారి ఇంటికి వెళ్ళి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం'కీలకం

### ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం.
### అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి.
### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
### 'సన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/కొత్తగూడెం/చుంచుపల్లి/సుజాతనగర్, ఏప్రిల్ 01 (నేటి శుభోదయ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం



తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఎం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కరువు ప్రాంతంలో సిరులు కురిపించే అపర భగీరధుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



### చలో దివాకరపురం ను విజయవంతం చేయాలి
### పాలపర్తి రమణయ్య (పామూరు నీటి సంఘం చైర్మన్)

నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి లాంటి కరువు ప్రాంతంలో వలసలు నివారించి, ఈ ప్రాంత రైతుల భూముల్లో సిరులు కురిపించడానికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో, ప్రపంచ ప్రసిద్ధ రిలయన్స్ సంస్థ వారిద్వారా పీసీ పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసి, కనిగిరి ప్రాంతాన్ని రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన అభివృద్ధి ప్రదాత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని పామూరు నీటి సంఘం చైర్మన్ పాలపర్తి రమణయ్య అన్నారు. నేడు దివాకరపురం విచ్చేస్తున్న రాష్ట్ర అతిరథ మహారథులు ,మంత్రులకు, టిడిపి నాయకులకు, కూటమి నాయకులకు స్వాగతం పలుకుతున్నట్లు ఆయన తెలిపారు

## ఉగాది పండుగ సందర్భంగా పెద్దపేటలో రాతిదూలం పోటీలు





యాడికి ఏప్రిల్ 01 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలం పెద్దపేట గ్రామంలో సంజీవరాయ స్వామి దేవస్థానం తరపున జూనియర్ విభాగ వృషభాలకు



బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో మొదటి బహుమతి సాధించినవారు కే చిన్నారెడ్డి వృషబాల గెలుపొందాయి. వీరికి 20వేల రూపాయలు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు అందజేశారు. రెండో బహుమతి చల్లా వెంకటరాముడు వృషభాల గెలుపొందాయి. వీరికి 15వేల రూపాయలు నాగార్జున అందజేశారు.ఈరన్నపల్లి యాడికి మండలం అనంతపురం జిల్లా మూడో బహుమతి ఎస్ నాగార్జున గెలుపొందారు. వీరికి వెంకట నాయుడు భాష పదివేల రూపాయలు అందజేశారు. తాడిపత్రి టౌన్ నాలుగో బహుమతి ఎస్ రామకృష్ణారెడ్డి చంద్రయన పల్లి ఐదో బహుమతి గెలుపొందారు. నాగరాజు వీరన్నపల్లి ఆరో బహుమతి నజీర్ బాషా పెద్దపేట వృషభలు గెలుపొందాయి . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, రమణప్ప, నాగార్జున, బ్రహ్మానందరెడ్డి, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు

## చలో దివాకరపురం ను విజయవంతం చేయాలి

### డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషికి నిదర్శనం రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్
### ఆవుల రవణమ్మ (టిడిపి మహిళా నాయకురాలు తిరగలదిన్నె):



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు):కనిగిరి లాంటి కరువు ప్రాంతంలో వలసలు నివారించి, ఈ ప్రాంత రైతుల భూముల్లో సిరులు కురిపించడానికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో, ప్రపంచ ప్రసిద్ధ రిలయన్స్ సంస్థ వారిద్వారా పీసీ పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసి, కనిగిరి ప్రాంతాన్ని రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన అభివృద్ధి ప్రదాత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని పామూరు మండలం తిరగలదిన్నె మహిళా నాయకురాలు ఆవుల రవణమ్మ అన్నారు. నేడు దివాకరపురం విచ్చేస్తున్న రాష్ట్ర అతిరథ మహారథులు ,మంత్రులకు, టిడిపి నాయకులకు, కూటమి నాయకులకు స్వాగతం పలుకుతున్నట్లు ఆమె తెలిపారు

### చెప్పాడు అంటే చేస్తాడు అంతే.. అదే ఆయన స్టైల్...

# ఆయనే ఉగ్ర నరసింహుడు

### పాలపర్తి వెంకటేశ్వర్లు (టిడిపి సీనియర్ నాయకులు)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి లాంటి కరువు ప్రాంతంలో వలసలు నివారించి, ఈ ప్రాంత రైతుల భూముల్లో సిరులు కురిపించడానికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో, ప్రపంచ ప్రసిద్ధ రిలయన్స్ సంస్థ వారిద్వారా పీసీ పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసి, కనిగిరి ప్రాంతాన్ని రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన అభివృద్ధి ప్రదాత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని, చెప్పాడు అంటే చేస్తాడు అదే డాక్టర్ ఉగ్ర గారి కమిట్మెంట్ అని టిడిపి సీనియర్ నాయకులు పాలపర్తి వెంకటేశ్వర్లు అన్నారు. నేడు దివాకరపురం విచ్చేస్తున్న రాష్ట్ర అతిరథ మహారథులు ,మంత్రులకు, టిడిపి నాయకులకు, కూటమి నాయకులకు స్వాగతం పలుకుతున్నట్లు ఆయన తెలిపారు

## రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చారిత్రాత్మక నిర్ణయం...

### బాకారం జాగీర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్
### గ్రామంలో సన్న బియ్యం పంపిణి కార్యక్రమం



చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 1 **(నేటి శుభోదయ):**, మొయినాబాద్ మండల పరిధిలో గల బాకారం జాగీర్ గ్రామంలో మంగళవారం నాడు సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించిన ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం చరిత్రత్మక నిర్ణయమని బాకారం జాగీర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్ యాదవ్ అన్నారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ "పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించాం. రాష్ట్రంలోని 3 కోట్ల 10 పేదలు దొడ్డు బియ్యం తినలేరు. పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు సైక్లింగ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ప్రతి పేదవారి ఇంట ప్రతిరోజూ పండుగ జరగాలన్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంది అనిల్ ముదిరాజ్ తొండిపల్లి రాములు బంది శేఖర్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగలి రాజయ్య విష్ణు సిద్దేశ్ యాదవ్ కొండకళ్ళ నరసింహ రేషన్ డీలర్ వినోద్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కరువు ప్రాంతంలో సిరులు కురిపించే అపర భగీరధుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

### మెంటా నరసింహారావు (పామూరు పట్టణ టిడిపి యువ నాయకులు)



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/ పామూరు): కనిగిరి లాంటి కరువు ప్రాంతంలో వలసలు నివారించి, ఈ ప్రాంత రైతుల భూముల్లో సిరులు కురిపించడానికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ సహకారంతో, ప్రపంచ ప్రసిద్ధ రిలయన్స్ సంస్థ వారిద్వారా పీసీ పల్లి మండలం దివాకరపురం లో రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు కృషిచేసి, కనిగిరి ప్రాంతాన్ని రాష్ట్ర ప్రజలకు పరిచయం చేసిన అభివృద్ధి ప్రదాత డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అని పామూరు పామూరు పట్టణ టిడిపి యువ నాయకులు మెంటా నరసింహారావు అన్నారు. నేడు దివాకరపురం విచ్చేస్తున్న రాష్ట్ర అతిరథ మహారథులు ,మంత్రులకు, టిడిపి నాయకులకు, కూటమి నాయకులకు స్వాగతం పలుకుతున్నట్లు ఆయన తెలిపారు

## రాజీవ్ ,యువ వికాస్ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

### ఏప్రిల్ 14 లోపు యువత దరఖాస్తు చేసుకోవాలి
### అలిండియా అంబేద్కర్ యువజన సంఘము తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు




చేవేళ్ల నియోజకవర్గం మొయినాబాద్ ఏప్రిల్ 1 **(నేటి శుభోదయ):** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘము తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు తెలిపారు. మంగళవారం నేటి శుభోదయ దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా బిసి,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈ బీ సీ/ఈ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కల్పిస్తున్నట్లు తెలిపారు, అరులైన అభ్యర్థులు ఏప్రిల్ 14 లోపు మీ సేవ ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఒక రేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబంలో ఒకరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు, ఒంటరి మహిళలు ,వితంతువులు, వికలాంగులకు, ఈ పథకం, అమలులో ప్రత్యేకత ప్రాధాన్యత ఇవ్వబడుతుంది, అన్నారు, దరఖాస్తూదారులు, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్ట పాస్ పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తూదారునికి, మొబైల్ నెంబర్ వంటి అవసరమైన ధ్రువపత్రాలు ఉండాలని రమేష్ ముదిరాజ్ సూచించారు, స్వయం ఉపాధికి ప్రభుత్వం రాయితీలో పాటు బ్యాంక్ రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు, యూనిట్ ధర రూ.50000/-లోపు ఉంటే 100% రాయితీ,50001- రూ 1,00,000 వరకు 90 % రాయితీ,10% బ్యాంకు రుణం రూ.1,00,000 రూ 2,00,000 వరకు 80% రాయితీ, 20% బ్యాంకు రుణం రూ 2,00,000 - రూ 4,00,000 వరకు 70%రాయితీ 30% బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు, మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రైతు అందుబాటులో ఉంటుందని తెలిపారు,యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు,

## 5 లక్షల కోట్ల టన్నుల మంచు కరిగింది



అపారమైన మంచు నిల్వలకు గ్రీన్లాండ్ ఆలవాలం. ప్రపంచంలోని మొత్తం మంచినీటిలో 8 శాతం అక్కడే ఉందని అంచనా. అలాంటి గ్రీన్లాండ్లో మంచు శరవేగంగా కరిగిపోతోంది. ఎంతగా అంటే ఏటా సగటున 5,500 కోట్ల టన్నుల మేరకు! 1992లో మొదలైన ఈ ధోరణి ఏటా అంతకంతకూ పెరుగుతూనే వస్తోందట. ఆ లెక్కన గత 28 ఏళ్లలో అక్కడ ఏకంగా 5 లక్షల టన్నుల మంచు మాయమైపోయిందట! గ్రీన్లాండ్పై గ్లోబల్ వార్మింగ్ ప్రభావంపై చేపట్టిన అధ్యయనంలో సైంటిస్టులు ఈ మేరకు తేల్చారు. ఇది ఒక్క గ్రీన్లాండ్కే పరిమితం కాదని నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ (ఎన్ఓఏఏ) తెలిపింది. "మొత్తమ్మీద ధ్రువాల వద్ద మంచు కరుగుదల ప్రమాదకర స్థాయిలో ఉంది. ఇది చాలా ఆందోళనకర పరిణామం"అని ఆందోళన వెలిబుచ్చింది. అక్కడ మంచు ఈ స్థాయిలో కరిగిపోవడానికి నిర్దిష్ట కారణాలేమిటో తేల్చే పనిలో పడింది. అక్కడినుంచి ఆవిరవుతున్న నీరు ఎటు వెళ్తోందో తెలియడం లేదని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ మిస్టరీని ఛేదించేందుకు అక్కడి నీటి ఆవిరిని డ్రోన్ల సాయంతో సేకరించి పరిశోధిస్తున్నారు. ఇందుకోసం భూ ఉపరితలం నుంచి 5,000 అడుగుల ఎత్తు దాకా వివిధ స్థాయిల్లో నీటి ఆవిరిని పలు దఫాలుగా సేకరించారు. "ఆవిరయ్యే నీటిలో ఎంతోకొంత తిరిగి మంచుగా మారి అక్కడే పడుతుంది. కానీ చాలావరకు మాత్రం గ్రీన్లాండ్ జలవ్యవస్థకు శాశ్వతంగా దూరంగా వెళ్లిపోతోంది. ఇదే ఆందోళన కలిగించే విషయం"అని అధ్యయనానికి సారథ్యం వహించిన కెవిన్ రోజ్మియారెక్ వివరించారు.

# ఈసారి ఎండలు ఎక్కువే!



న్యూఢిల్లీ: ఈసారి ఎండల భగభగ తప్పదని వాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఎండలు సాధారణానికి మించిన తీవ్రతతో ఉండొచ్చని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. మధ్య, పశ్చిమ, వాయవ్య భారతం మైదాన ప్రాంతాల్లో వడగాడ్పులు ఎక్కువ రోజులు కొనసాగే అవకాశముందని కూడా అంచనా వేసింది. తూర్పు, పశ్చిమ భారతం మినహా దేశంలోని మిగతా అన్ని ప్రాంతాల్లోనూ ఈసారి సాధారణ గరిష్ట స్థాయికి మించి ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని పేర్కొంది. తూర్పు, పశ్చిమ భారత్లో సాధారణ ఉష్ణోగ్రతలే కొనసాగుతాయంది. అత్యధిక ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగతలు సైతం సాధారణ స్థాయికి మించి ఉండే అవకాశముందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ మహాపాత్ర సోమవారం వర్చువల్ మీడియా సమావేశంలో వివరించారు.'ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఉత్తర, తూర్పు, మధ్య భారతదేశం, వాయవ్య భారతంలోని మైదాన ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుంచి నాలుగు రోజులు అధికంగానే వడగాడ్పులు వీచే అవకాశముంది. మామూలుగా, ఈ కాలంలో నాలుగు నుంచి ఏడు రోజులు మాత్రమే వడగాడ్పులు వీస్తుంటాయి'అని ఆయన తెలిపారు. వడగాడ్పుల తీవ్రత తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ల్లో రాజస్తాన్, గుజరాత్, హరియాణా, పంజాబ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బిహార్, జార?ండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఛత్తీస్గఢ్లతోపాటు కర్ణాటక తమిళనాడుల్లోని ఉత్తర ప్రాంతాల్లో ఎక్కువగానే ఉంటుందని ఐఎండీ పేర్కొంది.

## ఎటిఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు




అమరావతి: ఈ- కేవైసి ప్రక్రియ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని ఎపి పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మే నెల నుంచి ఎటిఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. ఆయన నెల్లూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయన్నారు. క్యూఆర్ కోడ్, ఇతర భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఈ- కేవైసి పూర్తయితే ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని తెలియజేశారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని, కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని కంపెనీలు చెప్పాయని పేర్కొన్నారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, ధాన్యం కొన్న 24 గంటల్లోగా రైతుల ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. వాట్సప్ లోనూ ధాన్యం కొనుగోలు చేసేలా వెసులుబాటు కల్పించామని, మొత్తం 16 వేల మంది రైతులు వాట్సప్ ద్వారా ధాన్యం అమ్మారని చెప్పారు. ఎపి పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని, ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని అన్నారు.. జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా జరుగుతుందని వెల్లడించారు. ఎండియూల కొనుగోలు పెద్ద కుంభకోణం.. దీనిపై విచారణ జరుగుతోందని నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## అప్పటి నుంచి అవి ప్రభుత్వ భూములే..: మహేష్కుమార్ గౌడ్




హైదరాబాద్: కంచె గచ్చిబౌలిలోని భూముల విషయంలో పెద్ద ఎత్తున రభస జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ భూములను పరిరక్షించాలంటూ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. ఈ ఆందోళనకు ప్రతిపక్ష పార్టీల నుంచి మద్దతు లభిస్తుంటే.. ప్రభుత్వం మాత్రం ఆ భూములు తమవేనని అంటోంది. తాజాగా ఈ భూముల విషయంపై టిపిసిసి అధ్యక్షుడు మహేష్కుమార్ గౌడ్ స్పందించారు. హెచ్సియు భూములకు బదులు ఎప్పుడో ప్రభుత్వ భూములను ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకూ అవి ప్రభుత్వ భూములే అని పేర్కొన్నారు. హెచ్సియు భూములను ప్రభుత్వం లాక్కోవట్లేదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకూ కోర్టులో కేసు నడుస్తున్నందు వల్ల భూములను స్వాధీనం చేసుకోలేదని..కోర్టు కేసు అయిపోయింది కాబట్టి ఇప్పుడు భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు.

# రైతులను ఇంకెన్నిసార్లు మోసం చేస్తారు?

### రైతు భరోసాపై హరీశ్‌రావు..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మరోసారి ఫైరయ్యారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందంటూ మండిపడ్డారు. రైతు భరోసాపై ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ పై తీవ్ర విమర్శలు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ మార్చి 31 నాటికి రైతులందరికీ భరోసా డబ్బులు ఇస్తామని చెప్పారు. మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే.. అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. "కేసీఆర్.. నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అడుగు ముందుకు పడటం లేదు..డేట్లు మారుతున్నాయి.. డెడ్ లైన్లు మారుతున్నాయి తప్ప.. రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదు. కెన్నిసార్లు మోసం చేస్తారు రేవంత్‌రెడ్డి?. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు, అసెంబ్లీలో ప్రకటించినట్లు రైతులందరికీ రుణమాఫీ చేసేదాకా, రైతు భరోసా ఇచ్చే దాకా బిఆర్ఎస్ పార్టీ నిన్నూ, నీ కాంగ్రెస్ పార్టీని వెంటాడుతూనే ఉంటుంది. ఎక్కడికక్కడ నిలదీస్తూ, మీ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటుంది" అని హరీశ్‌రావు అన్నారు.

## మయన్మార్ భూకంపం.. 2700కి చేరిన మృతుల సంఖ్య



నైపిడా: మయన్మార్ దేశాన్ని భూకంపం అతలాకుతలం చేసింది. గత శుక్రవారం రిక్టార్ స్కేలుపై 7.7 తీవ్రతతో సంభవించిన భారీ భూకంపంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆ తర్వాత కూడా భూమి పలుమార్లు కంపించింది. దీంతో దేశంలో ఎటూ చూసిన విధ్వంసమే కనిపిస్తుంది. ఈ ప్రకృతి విలయతాండవం కారణంగా మృతి చెందిన వారి సంఖ్య.. 2,700లకు చేరింది. ఇప్పటికూ 4,500 మంది గాయపడ్డారు. భూకంపం కారణంగా 441 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారి కోసం సహాయక బృందాలు గాలిస్తున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా సాగుతున్నాయి. మయన్మార్‌లో సంభవించిన ఈ భూకంప ప్రభావం పొరుగు దేశాలపై చైనా, థాయ్‌లాండ్ తదితర దేశాలపై కూడా పడింది. ఆ దేశాల్లో కూడా భూకంపం సంభవించింది. ఇక మయన్మార్‌ను ఆదుకొనేందుకు భారత్ ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ దేశానికి అవసరమైన సాయాన్ని భారత్ పంపించింది.

## యుపిలో ఇళ్ల కూల్చివేతలపై సుప్రీం ఆగ్రహం



న్యూఢిల్లీ : బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేసిన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. యుపి ప్రభుత్వం, ప్రయాగ్‌రాజ్ డెవలప్మెంట్ అథారిటీ చేపట్టిన చర్యలు అమానవీయంగా, అక్రమంగా ఉన్నాయని కోర్టు తీవ్రంగా ఖండించింది. జస్టిస్ అభరు ఎస్ ఓకా, ఉజ్వల్ భుయాన్‌తో కూడిన ధర్మాసనం.. ఇళ్ల కూల్చివేత కార్యక్రమాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. యూపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు తమ అంతరాత్మను షాక్‌కు గురిచేసినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. నివాస హక్కు అనేది ఒకటి ఉందని, దీని కోసం కనీస చట్టాలను పాటించాలని సుప్రీం ధర్మాసనం చెప్పింది. ఇళ్లు కోల్పోయిన వారికి తక్షణమే ఆరు వారాల్లోగా పది లక్షల నష్టపరిహారాన్ని ఇవ్వాలని కోర్టు ఆదేశాలను జారీ చేసింది. కాగా, గతంలో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన బుల్డోజర్ చర్యలను అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా విమర్శించింది. ఎటువంటి లీగల్ చర్యలు చేపట్టకుండా ఇళ్లను కూల్చడం సమంజసం కాదని పేర్కొన్నది. గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌తో లింకు వారికి చెందిన ఇళ్లు అని తప్పుడు భావనతో కూల్చివేతలకు పాల్పడినట్లు పిటీషనర్ తరపున న్యాయవాది ఆరోపించారు. 2023లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్‌ను హతమార్చిన విషయం తెలిసిందే. అడ్వకేట్ జుల్ఫికర్ హైదర్, ప్రొఫెసర్ అలీ అహ్మద్‌తో పాటు ఇతరులు వేసిన పిటీషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఇండ్ల కూల్చివేతలను ప్రశ్నిస్తూ దాఖలైన పిటీషన్‌ను అలహాబాద్ హైకోర్టు కొట్టివేసింది.

## పార్లమెంట్‌కు చేరిన హెచ్‌సీయూ భూముల వ్యవహారం



న్యూఢిల్లీ, : హెచ్‌సీయూ భూముల వ్యవహారం పార్లమెంట్‌కు చేరింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా.. మంగళవారం రాజ్యసభ జీరో అవర్‌లో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ అంశాన్ని చర్చకు తీసుకొచ్చారు. భూముల వేలాన్ని తక్షణమే ఆపివేయాలని పెద్దల సభ వేదికగా ప్రభుత్వాన్ని ఆయన కోరారు. భూముల వేలాన్ని ఆపి పర్యావరణాన్ని రక్షించాలి. అరుదైన పక్షులు, వృక్షజాతులు అక్కడ ఉన్నాయి. ఉగాది పండుగ రోజున అర్ధరాత్రి హెచ్‌సీయూ భూముల్లో బుల్డోజర్లు నడిపించారు. భూముల అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారు. ఉచిత హామీల పథకం కోసం భూములను అమ్మవద్దు. తెలంగాణలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదు. రాహుల్ రేవంత్ రాజ్యాంగ నడుస్తుంది అని మండిపడ్డారాయన. అంతకుముందు ఈ అంశంపై ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌ను కలిశాం. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని మంజూరు చేసింది. ఈ భూములను ఎవరికి ధారథత్తం చేయవద్దని సుప్రీంకోర్టు గతంలోనూ తీర్పు చెప్పింది. కానీ, ఢిల్లీకి కప్పం కట్టేందుకు ప్రభుత్వ భూములను రేవంత్ పనిచేస్తున్నారు. ఈ ప్రభుత్వం జింకలను , నెమళ్లను చంపి భూములను నాశనం చేస్తుంది. రూ.40 వేల కోట్ల రూపాయల విలువైన భూములను అమ్మి.. తెలంగాణ ప్రజల నోట్లో మట్టి కొడుతున్నారు. విద్యార్థులపై రేవంత్ ప్రభుత్వం పాశవిక చర్యలు మానుకోవాలి అని అన్నారు. బీజేపీ ఎంపీ నగేష్ మాట్లాడుతూ.. హెచ్‌సీయూ యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలని కేంద్రం ఆలోచిస్తుందన్న విషయం మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తమకు తెలియజేశారని, అలాంటి యూనివర్సిటీ భూములను అమ్మొద్దని తాము పోరాటం చేస్తామని అన్నారు.

# స్ఫూర్తిదాయకం



కేరళలోని వయనాడ్ జిల్లాలో గతేడాది కొండ చరియలు విరిగిపడి భారీ విపత్తు బారినపడ్డ బాధితులను ఆదుకునేందుకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం టౌన్‌షిప్ నిర్మాణం చేపట్టడం బహు ప్రశంసనీయం. గతేడాది జులై 30న మండక్కై, చూరాల్‌మల సహా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గల్లంతయ్యారు. ఈ విలయానికి 402 కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. ఇళ్లు నిర్మించాలని కోరిన 242 కుటుంబాల్లో%ూ% 175 కుటుంబాలకు తొలి దశగా కాల్పెట్టలోని ఎల్‌స్టన్ ఎస్టేట్‌లో ప్రభుత్వం నిర్మించనున్న టౌన్‌షిప్‌నకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురువారం శంకుస్థాపన చేశారు. రెండో దశలో మరో 70 మంది లబ్ధిదారులకు ఇళ్లను లేదా పరిహారాన్ని, మిగిలిన వారు కోరుకున్న విధంగా ఆర్థిక సాయాన్ని అందిస్తారు. ఒక్కో ప్లాటుకు ఏడు సెంట్లు చొప్పున వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు పడక గదులు, అటాచ్డ్ బాత్ రూం, లివింగ్ రూమ్, డైనింగ్ ఏరియా, వర్క్ ఏరియా, సిట్ అవుట్, స్టడీ రూమ్‌తో నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయం సుమారు రూ.20 లక్షలు కావచ్చునని అంచనా! కేంద్రం ఆదుకోకపోయినా ప్రజలంతా ఐక్యంగా మానవతతో అందిస్తున్న సహాయ, సహకారాలే పునరావాస చర్యలను కొనసాగిం చడంలో తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని విజయన్ తెలిపారు. నిరుపేదలు మొదలు సంపన్న వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని, చిన్నారులు సైతం తాము దాచుకున్న చిన్నచిన్న మొత్తాలను విపత్తు బాధితుల సహాయార్థం అందించి గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించారని వివరించడం ద్వారా విపత్తు సమయంలోనూ, తదనంతరమూ బాధితులను ఆదుకోవడంలో ప్రజల పాత్రను విజయన్ విశదపరిచారు. మహా విపత్తులో బాధితుల కోసం పెద్ద ఎత్తున కొనసాగుతున్న పునరావాస పనులు కేరళ ప్రజల ఐక్యతకు గొప్ప ఉదాహరణ అని, ప్రజా చైతన్య స్ఫూర్తిని ఏ ప్రకృతి విపత్తూ ఓడించజాలదన్న పినరయి మాటలు ప్రత్యక్షర సత్యాలు. 'ప్రజలు మనతో ఉంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదు. మనం మనుగడ సాగించగలం. ఇక్కడ కొనసాగుతున్న పునరా వాస పనులు ఇచ్చే సందేశమిదే' అని విజయన్ అన్నారు. 'ఏ ఒక్క బాధితుడు ఒంటరిననే బాధతో ఉండరాదని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తోందని, కోల్పోయిన ఆప్తులనైతే తిరిగి తీసుకురాలేం కానీ వారిని అన్ని విధాల ఆదుకుంటామ'ని ఆ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కె రాజన్ చెప్పడం బాధితుల గుండె నిండా భరోసా నిలుపుతుంది. ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వివిధ రూపాల్లో సాయం అందించగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి స్పందించే హృదయం లేకపోయింది. ఇప్పటివరకు చిల్లిగవ్వ సాయం కూడా అందించకపోవడం కమలనాథుల పాషాణ హృదయానికి నిలువుటద్దం. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మాత్రమే మంజూరు చేసింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపట్ల కేంద్ర ప్రభుత్వం ఎంత వివక్షాపూరితంగా వ్యవహరిస్తుందో చెప్పడానికిది గొప్ప నిదర్శనం. వరదలు, కోవిడ్ ఇలా ఒకదాని వెంబడి ఒకటి వరుసగా ఇబ్బందులు రావడంతో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు రాష్ట్రం పోరాడుతున్న సమయంలో సంభవించిన ఈ ప్రకృతి విపత్తును తట్టుకొని, ధీరోదాత్తంగా నిలబడడం స్ఫూర్తి దాయకం. కేంద్రం మొండిచెయ్యి చూపించిన నేపథ్యంలో పునరావాస పనుల్లో ప్రజలు సహాయ సహకారాలు అందించేందుకు వీలుగా సీఎం ఒక స్పాన్సర్‌షిప్ పోర్టల్‌ను ప్రారంభించడం ముదావహం. స్పందించే ప్రజలు సహాయమందించడానికి, ఆ నిధుల నిర్వహణ పారదర్శకంగా ఉండడానికీ అది దోహదపడుతుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ), నేషనల్ సర్వీస్ స్కీమ్ కింద పాఠశాల, కళాశాల విద్యార్థులు సేకరించిన నిధుల వివరాలను ముఖ్యమంత్రి వెల్లడించడం మరింతమంది దాతలకు స్ఫూర్తినిస్తుంది. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ 'రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం భవితపై బాధితులందరికీ గొప్ప ఆశను కలిగిస్తోందని' కొనియాడడం కొసమెరుపు!

# చెట్లు నరకడం హత్యకన్నా ఘోరం



చెట్లను నరకడం మనుషుల్ని చంపడం కన్నా దారుణమని , నరికివేయబడిన ప్రతి చెట్టుకు రూ. లక్ష చొప్పున బాధ్యులకు సుప్రీం కోర్టు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పడం అపూర్వ సంఘటన. కాలుష్యం నుంచి తాజ్‌మహల్‌ను రక్షించడానికి చుట్టూ 10,400 కిలోమీటర్ల విస్తీర్ణంలో చెట్లను అక్రమంగా నరికివేయకుండా జాగ్రత్తలు తీసుకోవడానికి వీలుగా తాజ్ ట్రపీజియమ్ జోన్ ఏర్పాటైంది. దీని పరిధి లోని మథురబృందావన్ లోని దాల్మియా ఫామ్స్‌లో 454 చెట్లు అక్రమంగా నరికి వేయబడ్డాయి. ఈ చెట్ల నరికివేతకు బాధ్యుడైన శిశ శంకర్ అగర్వాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. . పర్యావరణానికి హాని కలిగించే విషయంలో దయచూపకూడదని ఆగ్రహం వ్యక్తం చేసింది. నరికివేతకు గురైన 454 చెట్ల పచ్చదనాన్ని తిరిగి పునరుద్ధరించాలంటే కనీసం 100 సంవత్సరాలు పడుతుందని హెచ్చరించింది. ఈ తీర్పు ప్రాజెక్టుల పేరుతో అడ్డదిడ్డంగా అడవులను నరికివేస్తున్న ప్రస్తుత ప్రపంచానికి ఒక హెచ్చరిక అని చెప్పక తప్పదు. అడవులు భూమికి ఊపిరితిత్తులు వంటివి. గాలినిశుభ్రం చేయడమే కాదు, వాతావరణ సమతుల్యతను కాపాడుతుంటాయి.ఐక్యరాజ్య సమితి 2010 అంచనా ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా ఏటా 16 మిలియన్ల టన్నుల అడవులు ధ్వంసం అవుతున్నాయి. ఇది అమెరికా లోని మిచిగన్ రాష్ట్ర పరిమాణంతో సమానం. దేశ వ్యాప్తంగా 30 మిలియన్ ఎకరాల అడవులు నాశనమవుతున్నాయి. సాధారణంగా ఒక చెట్టు ఒక కిలో కొత్త కలప తయారీకి 1.47 కిలోల కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించి 1.07 కిలోల ఆక్సిజన్ అందిస్తుంది. ఎకరం విస్తీర్ణంలో గల చెట్ల నుంచి 18 మందికి జీవితాంతం సరిపడే ఆక్సిజన్ లభిస్తుంది. ఆఫ్రికా ఖండంలో కోట్ల సంఖ్యలో మొక్కలు నాటే ఉద్యమాన్ని చేపట్టినందుకు ప్రొఫెసర్ వంగరి మథమ్ 2004 లో నోబెల్ బహుమతిని సాధించ గలిగారు. కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించడంలో వెదురు వనాలు కీలక పాత్ర వహిస్తాయని పర్యావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బీమా రకం వెదురు మొక్కల్లో ఒక మొక్క ఒక సంవత్సర కాలంలో 500 కిలోల కార్బన్‌డైయాక్సైడ్‌ను గ్రహించి 350 కిలోల ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది. భూమిపై 33 శాతం అడవులు ఉన్నప్పుడే మనం పీల్చేందుకు గాలి లభిస్తుంది.1739 లో బెంజిమిన్ ఫ్రాంక్లిన్ నేతృత్వంలో ఫిలడెల్ఫియా నగరవాసులు వ్యర్థపదార్థాల నిర్మూలనను ఒక ఉద్యమంగా చేపట్టి పర్యావరణ ఉద్యమానికి అంకురార్పణ చేయగా, 1949లోఆల్టోలియో పాల్డ్ అనే అమెరికా పర్యావరణ వేత్త తన రచనల ద్వారా పర్యావరణ కాలుష్యం వల్ల సమాజం ఎదుర్కొనే సమస్యలను ఎత్తి చూపడం జరిగింది. 1970 ప్రాంతంలో ఉత్తరాంచల్ లోని ఘర్‌వాల్ జిల్లా లోని గోపటేశ్వర్ అనే గ్రామంలో అడవుల నరికివేతకు వ్యతిరేకంగా నిరక్షరాస్యులైన చాందీ ప్రసాద్ బిట్టా అనే సాధారణ మహిళ తన గ్రామ ప్రజలను చైతన్యపరుస్తూ ప్రారంభించిన నిరసనే పర్యావరణ వాదానికి తొలిమెట్టు గా చెప్పవచ్చు. తరువా త ఉత్తర భారతంలో అడవుల సంరక్షణ కోసం ఎస్. బహుగుణ నేతృత్వంలో చిప్కో ఉద్యమం సాగిన సంగతి తెలిసిందే. మహిళల్లో చిప్కో ఉద్యమం చైతన్యం కలిగించింది. చిప్కో ఉద్యమం మాదిరిగానే నార్వే దేశ పర్యావరణ వేత్త వాంగరీమాతై గ్రీన్‌బెల్ట్ ఉద్యమం చేపట్టి 30 సంవత్సరాల పాటు మహిళల్లో చైతన్యం కలిగించి 3 కోట్ల మొక్కలు నాటించారు. దేశంలో పర్యావరణ సంరక్షణ కోసం పనిచేసే ప్రభుత్వేతర సంస్థలు అనేకం ఉన్నాయి. చెట్లను, అడవులను పరిరక్షించుకోవడం ఎంతో అవసరం. చెట్లు భూసారాన్ని కాపాడుతాయి. సూర్యరశ్మిని అడ్డుకుంటాయి. నేల పొడిబారి ఎడారి కుండా రక్షిస్తాయి. బొగ్గుపులుసు వాయువులను పీల్చుకుని భూమి ఉష్ణోగ్రతలు అంటే భూతాపం పెరగకుండా చూస్తాయి. వరదలను నియంత్రిస్తాయి.భూగర్భజలాలు పెరిగేలా సహకరిస్తాయి. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల వర్షాలు తగ్గి పర్యావరణంలో అనేక మార్పులు వస్తున్నాయి. 33 శాతం ఉండాల్సిన అడవుల విస్తీర్ణం మనకు 13 శాతం కూడా ఉండడం లేదు. 50 సంవత్సరాల వయస్సు గల ఒక చెట్టు అందించే సేవల విలువ ఎంతో లెక్కగడితే మనం చెట్లు విలువ గమనించగలుగుతాం. పరోక్ష ఉపయోగాలు తెలుసుకోగలుగుతాం.50 సంవత్సరాల్లో ఒక చెట్టు నుంచి 2.50 లక్షల విలువైన ప్రాణవాయువు, ఆక్సిజన్ ఉత్పత్తి లభిస్తుంది. పక్షులు, చిన్న జంతువులు, కీటకాలు, వల్ల అందించే ఉపయోగం విలువ 2.50 లక్షల విలువ చేస్తుందని చెబుతున్నారు. గాలిలో తేమ నియంత్రణ, నీటిని శుభ్రం చేయడం వల్ల 3 లక్షల విలువైన ప్రయోజనం కలుగుతుంది. ఒక చెట్టును నరకడం వల్ల పర్యావరణ సమతుల్యతకు రూ.15.70 లక్షల విలువ నష్టమవుతుంది. మొత్తం మీద ఒక చెట్టు నిజమైన విలువ మొత్తం రూ. 16 లక్షలు అవుతుందని తెలుసుకోవాలి. వాతావరణ సమతుల్యతను కాపాడేందుకు 50 ఏళ్లకు పైబడిన చెట్లను నరకరాదని 2012లో ఒక నిబంధన ప్రభుత్వాల నుంచి వెలువడింది. దేశంలో చెట్లను పరిరక్షించే చట్టం 1994లో అమలులోకి వచ్చింది. క్రీస్తుపూర్వం 268 లోనే అశోకుడు చెట్లు నాటించాడని శాసనాలు చెబుతున్నాయి. రైతులు తమ పొలాల గట్లపై వృధా భూముల్లో ముల్లో, ఏగిస, మద్ది, తుమ్మ, వేప, నేరేడు, మర్రి, రావి చెట్లను పెంచితే ఉష్ణోగ్రత 3 నుండి 4 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు తగ్గుతుందని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. ప్రతివ్యక్తి పది మొక్కలు నాటి అవి పెరిగి పెద్దదయ్యేలా శ్రద్ధ వహించాలని, పర్యావరణానికి మనం ఏదైతే చేస్తామో , పర్యావరణం నుండి తిరిగి అదే మనం పొందుతామని శాస్త్రవేత్త ఎపిజె కలాం సూచనలు గుర్తు తెచ్చుకోవడం అవసరం.

# భూకంపాల రాక తెలుసుకోలేమా?



మయన్మార్, థాయ్‌లాండ్‌ల్లో రెండు భారీ భూకంపాల ప్రళయానికి మృతుల సంఖ్య వెయ్యి దాటడం అత్యంత శోచనీయం. ఈ విపత్తుతో ఛిన్నాభిన్నమైన ఆ దేశాలను ఆదుకోవడానికి ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ప్రపంచం లో అత్యధిక భూకంపాలు సంభవించే ప్రమాదకరమైన ప్రాంతాల్లో మయన్మార్ ఒకటి. గత వందేళ్లలో మయన్మార్‌లో 14 భూకంపాలు వచ్చాయి. మయన్మార్ భూగర్భంలో పొరల అమరికల్లో లోపాలు ఉన్నాయి. దీనిని సంగాయిక్ ఫాల్ట్‌గా వ్యవహరిస్తుంటారు. మయన్మార్‌లో ఈ సంగాయిక్ ఫాల్ట్ దాదాపు 1200 కి.మీ పరిధిలో విస్తరించింది. ఈ పొరల కదలికలు ఏడాదికి 11 మి.మీ నుంచి 18 మి.మీ వేగంగా జరుగుతున్నట్టు 18 మి.మీ అంటే దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఈ మార్పులను అంచనా వేయగలిగిన శాస్త్రవేత్తలు భూకంపాలు ఎప్పుడు, ఎక్కడ వస్తాయో ముందుగా పసికట్టలేకపోవడం ఆధునిక శాస్త్రపరిశోధనకు సవాలుగా నిలిచింది. అంతరిక్షంలో గ్రహాంతర వాసంకోసం విస్తృతంగా పరిశోధనలు సాగుతున్నాయి. ఏ గ్రహశకలం ఎప్పుడు భూమిని ఢీ కొడుతుందో ముందుగానే హెచ్చరిస్తున్నారు. సూర్యునిలో వస్తున్న మార్పులను, సౌర తుపాన్ల వ్యాప్తిని అంచనా వేస్తున్నారు. ఇన్ని జరుగుతున్నా మన భూమి అడుగున ఏం జరుగుతోందో తెలుసుకోలేక పోవడం ప్రశ్నార్థకమవుతోంది. భూమి ద్రవీకరణ చెందినప్పుడు నేల తన సహజ స్వభావ లక్షణాలను కోల్పోయి చిక్కని ద్రవంగా మారుతుందని ఫలితంగా భూకంపాలకు దారి తీస్తుందని భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూగర్భం ఏడు ఫలకలుగా విడిపోయి ఉంటుందని, వీటిలో కదలికలు ఏర్పడితే ఒత్తిడి పెరిగి సంఘర్షిస్తుంటాయని, ఫలితంగా ఆకస్మికంగా శక్తితరంగాల రూపంలో భూమి ఉపరితలానికి చేరి భూకంపంగా ప్రళయం సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు నిర్ధారిస్తున్నారు. భూకంపాలపై జరుగుతున్న పరిశోధనల్లో కొంతవరకు పురోగతి కనిపిస్తోంది. భూకంపం రావొచ్చని ముందుగా అంచనా వేసే స్థాయి వరకు చేరుకోగలిగినా, ఎప్పుడు, ఎక్కడ కచ్చితంగా వస్తుందో చెప్పలేకపోతున్నారు. అలా చెప్పగలిగితే కొన్ని వేల ప్రాణాలను, ఆస్తులను కాపాడగలుగుతారు. ఎనిమిదేళ్ల క్రితం దక్షిణ కాలిఫోర్నియా, దక్షిణ మధ్య అలస్కా ప్రాంతాల్లో తక్కువ స్థాయి లో ప్రకంపనలు నమోదైనప్పుడు భూకంపం వచ్చే ప్రమాదం ఉందని శాస్త్రవేత్తలు ముందుగానే ఊహించగలిగారు. వారు ఊహించినట్టుగానే ప్రకంపనలు సంభవించాయి. అయితే ఇది చాలా తక్కువస్థాయి ప్రకంపనలకే పరిమితం అయింది. భారీ స్థాయి భూకంపాలను మనం ముందుగా అంచనా వేయలేమా అన్నదే ఇప్పుడు ప్రశ్న. అయితే భూకంపాలు వచ్చే ముందు ఏర్పడే ప్రకంపనలను కొన్ని వన్యప్రాణులు ముందుగానే పసిగట్ట గలుగుతున్నాయని శాస్త్రవేత్తల అధ్యయనాల్లో తేలింది. భూకంపం రావడానికి కొన్ని రోజుల ముందే పాములు పుట్టల్లోంచి బయటకు వచ్చి దూరంగా వెళ్లిపోతాయని, పశుపక్షాదులు వింతగా ప్రవర్తిస్తుంటాయని చెబుతున్నారు. పావురాళ్లు తమ దిశను మార్చుకుంటాయని, కుక్కలు, పిల్లులు, ఎలుకలు అసాధారణంగా అరుస్తాయని అంటున్నారు. అలాగే నీటిలో చేపల ప్రవర్తనలో అసాధారణ మార్పులు కనిపిస్తుంటాయని వివరిస్తున్నారు. ఇంత లోతుగా పరిశీలిస్తున్నప్పుడు ఈ వన్యప్రాణుల ప్రవర్తన ఆధారంగా భూకంపాలను ముందుగానే కనుక్కునే సాంకేతికత అభివృద్ధి చేయవచ్చన్న సూచనలు వస్తున్నాయి. మన దేశంలో కూడా భూకంపాల ప్రభావం కనిపిస్తోంది. భారత దేశం భూ ఫలక ఉత్తర దిశగా ఈశాన్యం వైపు కదులుతూ ఉంటుంది. ఈ ఫలక సంవత్సరానికి 5 సెం.మీ చొప్పున కదులుతుంది. భారత దేశానికి పైభాగంలో ఉన్న యురేషియన్ భూఫలక ఉత్తరదిశగా ఏడాదికి రెండు సెం.మీ చొప్పున కదులుతోంది. ఈ రెండు ఫలకల కదలికల్లో తేడాలు ఉండడం వల్ల భారత భూఫలక, యురేషియన్ ఫలకను ఢీకొడుతుంది. అందుకే హిమాలయాల ప్రాంతాల్లో తీవ్ర భూకంపాలు సంభవిస్తున్నాయి. దేశ చరిత్రలో ఇప్పటివరకు ముఖ్యమైన భూకంపాల తీవ్రతలు 5.4 8.4 మధ్యే నమోదయ్యాయి. భూకంపం వచ్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ఐదు సెస్మిక్ జోన్లుగా వ్యవహరిస్తూ ఉంటారు. ఈ లెక్కన జోన్ 5లో ఉంటే భూకంపాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు, జోన్ 1లో ఉంటే భూకంపం వచ్చే అవకాశం తక్కువగా ఉన్నట్టు భావించవచ్చు. జోన్ 5 లో ఉన్న ప్రాంతాల్లో రిక్టర్ స్కేలుపై 7 కంటే ఎక్కువ తీవ్రతతో భూకంపాలు వచ్చే వీలున్నట్టు అధికారులు చెబుతున్నారు. జమ్మూకశ్మీర్, పశ్చిమ, మధ్య హిమాలయాలు, ఈశాన్య రాష్ట్రాలు, అండమాన్ నికోబార్ దీవులు, ఉత్తర, మధ్య బీహార్, గుజరాత్‌లోని రానా ఆఫ్ కచ్ ఈ జోన్ లోనే ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ గత ఏడాది డిసెంబర్‌లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి. జోన్ 3 లో తెలంగాణ లోని రామగుండం, మంచిర్యాల, భూపాలపల్లి, ఖమ్మం, బెల్లంపల్లి, భద్రాచలం ఉన్నాయి. ఆంధ్రలోని ఉభయ గోదావరి జిల్లాలు, ఒంగోలు, నెల్లూరు, విజయవాడ ప్రాంతాలు ఈ జోన్ కిందకు వస్తాయి. భూకంపాల ప్రమాదాలను నివారించాలంటే భూకంప నిరోధక నిర్మాణ విధానాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. భూకంపాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పించాలి. భూకంపం సంభవించిన వెంటనే పరిశోధనలతోపాటు, ఆ ప్రకంపనలను విపత్తు నిర్వహణ సంస్థలు తక్షణమే విశ్లేషించగలగాలి. అప్పుడే అత్యవసర సేవలను బాధితులకు సత్వరం అందించడానికి వీలవుతుంది.

## సన్న బియ్యన్నీ కొత్వాల్ గూడా గ్రామంలో ప్రజలకు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు లింగం యాదవ్.

### సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్ స్థానిక ప్రజలు



శంషాబాద్ ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): శంషాబాద్ మున్సిపాలిటీలో నీ కొత్వాల్ గూడా గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నూతనంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకుడు లింగం యాదవ్. పేదలకు సన్న బియ్యం కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు.శంషాబాద్ మున్సిపాలిటీ కొత్వాల్ గూడ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగం యాదవ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, పాల్గొని ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో ప్రవేశపెట్టిన విజయాన్ని ప్రజలు తినేందుకు ఇష్టపడక దళారులకు అమ్ముకుంటున్నారని గుర్తించిన ప్రభుత్వం ప్రజలకు అందించే బియ్యాన్ని వారు తినేలా ఉపయోగపడాలని సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం సన్నబియాన్ని పంపిణీ చేస్తున్నారని అందువల్ల ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియాన్ని సద్వినియోగం చేసుకోవాలని దళారులకు అమ్మకూడదని వారు ప్రజలకు సూచించారు. మీరు అమ్మే ఆ బియ్యాన్ని దళారులు సన్న బియ్యం గా మార్చుకొని లక్షల లక్షలు గడిస్తున్నారని దీనివల్ల ప్రభుత్వానికి ప్రజలకు ఎంతో లాస్ జరుగుతుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగం యాదవ్,మాజీ కౌన్సిలర్ లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, యాదయ్య గంధం రవీందర్ ముదిరాజ్,వెంకటపురం పూర్ణ చంద్ర ముదిరాజ్, శేఖర్ గుప్తా, రాజిరెడ్డి, సత్తిరెడ్డి, నీరజ్, నరసింహ, రఘునందన్, మహేష్ యాదవ్, సిద్దులు, నవీన్ కుమార్, అంజయ్య, సురేష్ ముదిరాజ్, ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు,

## వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు..

### పీ హెచ్ సీ గద్దలపల్లి



మంథని,పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్-01 ( నేటిశుభోదయ దినపత్రిక): పెద్దపల్లి జిల్లా మంథని మండలం సిరిపురం గ్రామంలోని సబ్ సెంటర్ లో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గద్దలపల్లి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఎండకాలంలో వచ్చే వడ దెబ్బ వడగాలుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రయాణించాల్సి వస్తే పొద్దున సాయంత్రం చేయాలనీ, బయటకు వెళ్లే ముందు తలకు రుమాలు, గోడుగు ఉపయోగించుకోవాలని నీళ్లు వెంట ఉంచుకోవాలని వేసవిలో ఓఆర్ఎస్ పాకెట్స్, నిమ్మరసం, ఉప్పు చక్కెర కలిపిన నీటిని తాగాలి.వడ దెబ్బ తగిలిన వారు సొమ్మసిల్లి పోవడం తలనొప్పి జ్వరం వేగంగా గుండె కొట్టుకోవడం లాంటి లక్షణాలు ఉన్నప్పుడు డాక్టర్ సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్పీ జీ. శ్రీజ , ఏఎన్ఎం సిహెచ్.వీరమ్మ, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పులే ఉత్సవాల కమిటీ సభ్యులు పలువురికి ఆహ్వానం



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): మహనీయుడు మహాత్మా జ్యోతి రావు పులే వేడుకలకు హాజరు కావాలని కోరుతూ....ఉత్సవాల కమిటీ సభ్యులు పలువురికి మంగళవారం ఆహ్వాన పత్రికలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని, మరియు గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తలారి మల్లేష్ ముదిరాజ్ ని కలసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.మర్యాదపూర్వకంగా కలిసి జ్యోతి రావు పులే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవస్థాపక అధ్యక్షుడు కె కృష్ణమ చారి, మాజీ అధ్యక్షులు డి సత్యనారాయణ ముదిరాజ్, కరణం యాదయ్య ముదిరాజ్, అడికే అర్జున్, భంగి శ్రీను, మల్లికార్జున గౌడ్, కొండల్ ముదిరాజ్, ప్రస్తుత ఉత్సవాల అధ్యక్షుడు బండారి శంకర్, ఉపాధ్యక్షులు నారమోని రాధ కృష్ణ, వేముల రమేష్ , బోయ రమేష్,కె కిరణ్ చారి, హరి కిషన్ జి, ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శిలు చెరుకుల రవి, మామిళ్ళ మహేష్, దయానంద్, కోశాధికారి పుంజ్జాల శ్రీనివాస్ గౌడ్, ఉప కోశాధికారి వర్కల చందు, మీడియా సెల్ కన్వీనర్ బుడిగేల బాబు రావు మరియు రఘు యాదవ్, పుస్తకాల వంశీ, సురేష్ ముదిరాజ్, పిట్టల జై హిందూ ముదిరాజ్, శంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.





## పడుకోకుండా ముందస్తుగా మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ హౌస్ అరెస్ట్

### ప్రభుత్వం నడపడం చేతకాక యూనివర్సిటీ భూములు అమ్మకం.



రాజేంద్రనగర్ ప్రతినిధి. ఏప్రిల్01(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ని హెచ్ సి యు భూములను చదును చేయకుండా అడ్డుకుంటారని ముందస్తు అరెస్టు చేసారు. హెచ్ సియు భూములపై టీజీఐఐసి ఆధ్వర్యంలో అధికారులు పోలీసుల సమక్షంలో రాత్రింబవళ్ళు అడవిని చదను చేస్తున్నారని అరుదైన జంతువు వృక్ష సంపద కలిగిన అందమైన ప్రాంతాన్ని జెసిబి లు అలువైపులా చుట్టుముట్టి అడవిని నామరూపం లేకుండా చేస్తున్నాయని అడవిని మైదానంగా మార్చి కార్పొరేట్ కంపెనీలకు వేలంలో కట్టబెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ఎందుకు ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నడపడానికి యూనివర్సిటీ భూమి అమ్ముకోవడం ఇంతకన్నా దరిద్రమైన పరిపాలన ఏంటని ప్రశ్నించడం జరిగింది ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి పెద్ద ఎత్తున తప్పకుండా దీన్ని అడ్డుకుంటామని బిజెపి పార్టీ తగిన బుద్ధి చెప్తాదని ప్రజల అన్ని గమనిస్తున్నారని తెలియజేయడం జరిగింది.

# ప్రజా సమస్యల సేకరణలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు సిపిఎం నాయకుల వినతి



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): సిపిఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్నటువంటి డివిజన్లో సర్వే నిర్వహించడం జరిగింది. ఆ సర్వేలో వచ్చిన సమస్యలపై పరిష్కరించాలని కోరుతూ మైనర్దేవ్ పల్లి డివిజన్ వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ కాలనీ, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి సమస్యలు ఉన్నవి వీటిని వెంటనే పరిష్కరించాలి, బుద్వేల్ రైల్వే స్టేషన్ జయశంకర్ తెలంగాణ యూనివర్సిటీ ఆనుకొని ఉన్నటువంటి కాలనీ నుండి వెంకటేశ్వర కాలనీ, నేతాజీ నగర్, శ్రీరామ్ నగర్, ఇటు పక్క నుండి అటుపక్కకు వెళ్లి వచ్చే సదుపాయం కోసం ట్రాక్ కింద అండర్ గ్రౌండ్ రోడ్డు సదుపాయం కల్పించాలి వెంటనే సెల్లార్ బ్రిడ్జ్ సదుపాయం కల్పించాలి అనే అనేక సమస్యలు తమదృష్టికి వచ్చాయని , కాటేదాన్ టి ఎన్ జి ఓ ఎస్ కాలనీలో 300 ల ఎకరాలు ఉన్నది . ఖాళీ స్థలాలని కబ్జాదారులు కబ్జా చేస్తున్నారు ఇల్లు లేని పేదలకు వారికి కేటాయించిన స్థలాలలో ఇల్లు కట్టుకునే విధంగా స్థలాలు ఇవ్వాలనీ విన్నవించారు. పల్లె చెరువు పోచమ్మ గుడి దగ్గర కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలి షెడ్డు నిర్మాణం చేయాలి వీధి దీపాలు ఏర్పాటు చేయాలి అక్కడ ఉన్న చెరువుని కబ్జాదారుల నుండి కాపాడాలనీ కోరారు, మంచినీటి సదుపాయం కల్పించారు. కాటేదాన్ లో నిరుపయోగంగా ఉన్న ఇండోర్ స్టేడియం ని వెంటనే ప్రారంభించాలన్నారు. 24.61 కోట్లతో నిర్మించడం జరిగింది దాని వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలనీ అన్నారు. ఎన్టీఆర్ నగర్లో గుట్ట వెనకాల ప్రభుత్వ భూములు ఉన్నవి భూకబ్జాదారులు కాజేస్తున్నారు . ఆ భూమిని కాపాడి ఇల్లు లేని పేదలకు స్థలాలు కేటాయించి వారు ఇల్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాలి. రాజేంద్రనగర్ బుద్వేల్ కిష్టమ్మ గుట్టలో అక్రమంగా నిర్మాణం చేస్తున్నారు వాటిని అరికట్టి వాస్తవానికి పట్టా సర్టిఫికెట్ ఉన్నవారికి ఇల్లు కట్టుకునేలా చర్యలు తీసుకోవాలి.ప్రజలకు మంచినీటిని అందుబాటులోకి తీసుకురావాలి. శివరాంపల్లి మెయిన్ రోడ్డు నుండి వెళ్లేదారిలో డ్రైనేజీ పని నత్తనడకగా సాగుతుంది. ఆ పనిని స్పీడ్ అప్ చేయాలి అన్నారు. పని కంప్లీట్ అయిన చోట్ల ప్యాచ్ వర్క్ చేయాలి. వీకర్ సెక్షన్ కాలనీ సిసి రోడ్లు నిర్మించాలి. వీకర్ సెక్షన్ కాలనీలో చర్చి దగ్గర ఉన్న రోడ్డు అద్వానంగా ఉంది. దాని వెంటనే నిర్మించాలి. సర్వరెడ్డి కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలి. హనుమాన్ నగర్ లో అనేక సంవత్సరాల కాలం నుండి ఇల్లు కట్టుకొని ఉంటున్న పేదలందరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలి. శాస్త్ర పురం డివిజన్, బంరుక్ దౌలత్ చెరువు చెరువు కబ్జాకు గురవుతున్నది ఆ చెరువులో ఉన్న గుర్రపుట్టెక్కను తొలగించి చెరువు చుట్టుపక్కల్లో ఈ మధ్యకాలంలో హైడ్రా అధికారులు అక్రమంగా నిర్మించిన ఇళ్లను షెడ్లను తొలగించడం కూల్చివేయడం జరిగింది తిరిగి అక్కడ నిర్మిస్తున్నారు దాని వెంటనే పరిశీలించి ఆ చెరువుకు ఫినిషింగ్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వ ఆస్తులు కాపాడాలి. వోడెన్ గడ్డ నుండి వట్టపల్లి కి వెళ్లే రైల్వే ట్రాక్ దగ్గర నిర్మిస్తున్న ఫ్లైఓవర్ బ్రిడ్జిని త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి. అత్తాపూర్ డివిజన్ భూపాల్ నగర్ లో గత 15 సంవత్సరాల కాలం నుండి ఇల్లు కట్టుకొని నిరుపేదలు రోజువారి కార్మికులు గుడిసెలో రేకుల రూపంలో ఉంటున్నారు వాళ్లకి ఇళ్ల పట్టాలి ఇవ్వాలి. అత్తాపూర్ డివిజన్లో ఉన్నటువంటి దేవాదాయ శాఖ భూ ములు కబ్జాకు గురవుతున్నాయి ఆ భూమిని రక్షించాలి. మూసి కాలువను పరిరక్షించాలి. సులేమాన్ నగర్ డివిజన్ జలాల్ బాబా నగర్ బస్తీలో గత 20 సంవత్సరాల కాలం నుండి నిరుపేదలు చిన్న కుటీర ఎల్లో నిర్మించుకున్నారు ఇల్లు కట్టుకున్నారు వారికి ఇళ్ల పట్టాలి ఇవ్వాలి మిరియాల చెరువులో గుర్రపు డెక్కన్ తొలగించి చెరువు చుట్టూ కొంతమంది కబ్జా చేస్తున్నారు మిర్యాలంచెరువు స్థలాన్ని ఆ చెరువుకు పెన్షన్ ఏర్పాటు చేయాలి. అసంనగర్ ఇందిరానగర్ ఎన్టీఆర్ నగర్లో డ్రైనేజీ వీధి దీపాలు రోడ్ల విస్తీర్ణం చేయాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గారెంటీలు అమలు పరచడంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుంది రాజేంద్రనగర్ మండల పరిధిలో ఉన్నటువంటి ప్రజలు గృహ జ్యోతి. గ్యాస్ సబ్సిడీ, పింఛన్. మహిళలకు 2500. రేషన్ కార్డులు. ఇందిరమ్మ ఇల్లు. ఇతర పథకాలు ప్రజలకు అందుబాటులో వెంటనే తీసుకురావాలి. ఈ సమస్యలపై రాజేంద్రనగర్ మండల కమిటీ సభ్యులు రాజు ఎం జంగయ్య, పి భాస్కర్ స్థానిక మైలార్దేవ్పల్లి డివిజన్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

## నూతనంగా స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి. సోని నియమకం

### ప్రభుత్వ ఆసుపత్రి లో స్త్రీ వైద్య సేవలు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని, పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్, ఏప్రిల్ - 01 (నేటి శుభోదయ దినపత్రిక ):: పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిలో మరింత మెరుగ్గా స్త్రీ వైద్య సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంథని లోని ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిలో డాక్టర్ బి.సోని,స్త్రీ వైద్య నిపుణురాలని కాంట్రాక్టు ప్రాతిపదికన రిక్రూట్ చేసుకున్నారు. ఆసుపత్రిలోని మహిళా రోగులకు ఇక నుంచి మరింత మెరుగ్గా వైద్య సేవలు అందించ బడుతాయని తెలిపారు.గర్భిణీ స్త్రీలకు, అవసరమైన రోగులు ఈ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో రికార్డ్ స్థాయిలో ప్రాపర్టీ టాక్స్ వసూలు డిసి రవికుమార్



రాజేంద్రనగర్ ప్రతినిధి.ఏప్రిల్01(నేటి శుభోదయ): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాల మేరకు రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఐదు డివిజన్లలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో రికార్డు స్థాయిలో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసినట్లు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సోమవారం వరకు రికార్డు స్థాయిలో ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసినట్లు ఆయన మీడియాతో పేర్కొన్నారు. ఇప్పటివరకు 53 కోట్ల 34 లక్షల రూపాయలను వసూలు చేశామని ఆయన తెలిపారు. గత సంవత్సరం 51కోట్ల వసూలు చేసినట్లు ఆయన మీడియాకు వెల్లడించారు. నిన్న ఒక్కరోజే సోమవారం నాడు మూడు కోట్ల రూపాయలను ప్రాపర్టీ టాక్స్ రూపంలో వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. అందుకు సహకరించిన ప్రముఖులు టాక్స్ చెల్లించిన వారు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. లక్ష్యాన్ని సాధించాలన్న సంకల్పంతో ఒక టీం గా ఏర్పడి అన్ని డివిజన్లో ఇంటింటికీ వెళ్లి ప్రాపర్టీ టాక్స్ను బస్సులు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ పేర్కొన్నారు. ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి ఈ నెల ముగిసే వరకు ప్రాపర్టీ టాక్స్ ను వసూలు చేయడం జరుగుతుందని కరెంట్ ఇయర్ టాక్స్ పైన ఐదు శాతం రెబిట్ కూడా ఉందని ఆయన పేర్కొన్నారు. అవకాశాన్ని సర్కిల్ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అధికారులతో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. 5% రిబిట్ ఈనెల చివరివరకు ఉంటుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## ఆక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు బిజెపి,బిజెవైఎం నాయకులు

### ఉచిత పథకాల కోసం యూనివర్సిటీ విద్యార్థుల భూముల వేలం ఒక నియంతన చర్య

### ఇందిరమ్మ రాజ్యంలో పోలీసుల,బుల్లోజర్ల రాజ్యం




ఆమనగల్లు(నేటి శుభోదయ): మంగళవారం తెల్లవారుజామున 6:00 గంటలకు బిజెపి,బీజేవైఎం నాయకులను పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం జరిగింది.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూముల వేలం పాటను ఆపాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుంది. పోలీసులు బిజెపి పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మా పై ఎన్ని ఒత్తిడిలు తెచ్చిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వదిలిపెట్టే పరిస్థితే లేదు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపకపోతే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షులు కర్నాటి విక్రమ్ రెడ్డి,ఆమనగల్లు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దుర్గయ్య మాజీ కౌన్సిలర్స్ గోరటి నరసింహ, చెక్కల లక్ష్మణ్,చెన్నకేశవులు, మేడిశెట్టి శ్రీధర్, గోజి ఆనంద్,రవి రాథోడ్, శ్రీను యాదవ్ బిజెపి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రేషన్ దుకాణాల్లో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారే



దమ్మపేట ప్రతినిధి **(నేటి శుభోదయ):** దమ్మపేట మండల కేంద్రంలో గిరిజన సహకార సంస్థ రేషన్ దుకాణాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించి లబ్ది దారులకు స్వయంగా బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ పథకం వల్ల రేషన్ కార్డు గల ప్రతి లబ్ధిదారుడికి ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ రాజేష్ మేనేజర్ పాపారావు డిప్యూటీ తహసిల్దార్ వాణి కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, పగడల రాంబాబు, చిన్నంశెట్టి చిట్టిబాబు గట్ల సర్వేశ్వరరావు పసుమర్తి చిన్నబాబు చామర్తి గోపిశాస్త్రి, చిలక శీను మల్లేశ్వరరావు వెంకటేశ్వరరావు మరియు జిసిసి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి బానోతు కొండ



రాథోడ్ (నేటి శుభోదయ)బోనకల్, ఏప్రియల్ 01 :- మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామంలో రంజాన్ పండగ రోజున ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన తండ్రి కొడుకుల మృతదేహాలకు మాజీ జెడ్పిటిసి బానోతు కొండ మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ మాట్లాడుతూ.... రంజాన్ పండుగ అంటే ముస్లిమ్స్ కు ఎంతో పవిత్రమైన పర్వదినం అని అలాంటి పర్వదినం రోజున ఒకే కుటుంబంలో తండ్రి పటాన్ యూసుఫ్ ఖాన్ మరియు కొడుకు పఠాన్ కరిముల్లా ఖాన్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందటం ఆ కుటుంబానికి తీరనిలోటని ఒకే కుటుంబంలో ఒకేసారి ఇద్దరు చనిపోతే ఆ కుటుంబంలో ఎంత విషాదం ఉంటుంధో ఆ బాధను ఎవరు తీర్చలేరని , చనిపోయిన వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఆయన కోరారు.

### బోనకల్ గ్రామానికి చెందిన మల్లెల కృష్ణ పార్థివ దేహానికి నివాళులు



బోనకల్ గ్రామంలో అనారోగ్య కారణంగా అకాలంగా మల్లెల కృష్ణ (38) మృతి చెందడంతో వారి పార్థివ దేహాన్ని సందర్శించి మాజీ జడ్పిటిసి బానోతు కొండ నివాళులర్పించారు. .. నివాళులు అర్పించిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ ఎంపీటీసీ గుగులోతు రమేష్ , ఆలపాడు గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, చాందుసాహెబ్, నాగుల్ మేరా, దస్తగిరి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి తేలూరి రమేష్, షేక్ నాగులు మీరా, మంద నాగరాజు, ముత్తారపు నాగరాజు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ



ఆమనగల్లు(నేటి శుభోదయ): ఆమనగల్లు పట్టణం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పేదప్రజల సంక్షేమంలో భాగంగా రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఆమనగల్లు పట్టణం కేంద్రంలో పలు రేషన్ షాపులలో రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఆర్ఐ చెన్న కేశవులు, జూనియర్ అసిస్టెంట్ సులోచన,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్,పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కృష్ణ నాయక్,ఖాదర్,అలీమ్, మహేశ్,ఫరీద్,కరీం,పూసలసత్యం,నాసర్, కండే సాయి,రఫి,షర్ఫుదీన్,సురేష్ నాయక్,ఫిరోజ్,కృష్ణ యాదవ్,కాంగ్రెస్ పార్టీ,పార్టీ శ్రేణులు,పార్టీ కుటుంబసభ్యులు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620